మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 29 మంగళవారం అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 43
Navabhoomi daily fallows..


ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



# ఈ నగరానికేమైంది!?

- దీపావళి తర్వాత బాంబులు పేలుతున్నాయా..
- ఆకస్మిక పరిణామం జరగబోతుందనే భావన
- రేవ్ పార్టీలో అరెస్టులున్నాయా..లేదా
- మరో కేసులో బీఆర్ఎస్ నేతల అరెస్టులు?
- 144 సెక్షన్ అమలు అందుకేనా..?
- హైదరాబాద్‌లో ఏం జరగబోతోంది..?

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా హాట్‌హాట్‌గా మారిపోయాయి. ఎప్పుడు ఏం జరగబోతోందా అన్న ఉత్కంఠ కొనసాగుతోంది. చివరకు హైదరాబాద్ నగరంలో 144 సెక్షన్ అమలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్ర రాజకీయాల్లో ఏం జరగబోతోందన్న ఆసక్తి, ఉత్కంఠ ఇటు పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ కనిపిస్తోంది. రెండు రోజుల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పెద్ద బాంబులు పేల్చాడు. రెండు మూడు రోజుల్లోనే కీలక నేతల అరెస్టులు ఉంటాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై విచారణలు జరుగుతూనే ఉన్నాయి. కొన్నింటిలో విచారణ చివరి దశకు చేరుకుంది. దాంతో ఆ కీలక నేతలు ఎవరు..? ఎవరికి అరెస్టు చేయబోతున్నారు..? ఎంతమందిని అరెస్టు చేయనున్నారు..? అన్న ఉత్కంఠ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిదికి చెందిన ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. దాడులు నిర్వహించి గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ ఫారిన్ లిక్కర్, క్యాసినో కాయిన్స్ తదితర నిషేధిత వస్తువులు పట్టుబడినట్లుగా సమాచారం. ఈ మేరకు ఈ కేసులో ఇద్దరిపై కేసు కూడా నమోదైంది. అయితే కేటీఆర్ కూడా

# నగదు లావాదేవీలకు చెల్లుచీటి?



- భారత్‌లో ఇక నగదు లేదు
- ఆర్‌బీఐ గవర్నర్ కీలక సూచన
- డిజిటల్ కరెన్సీయే ప్రధాన పాత్ర
- కోల్‌కతాలో అంతర్జాతీయ బ్యాంకింగ్
- సెమినార్‌లో శక్తికాంత దాస్ వెల్లడి

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోంది. భారతదేశంలో తీసుకున్న కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు ప్రపంచ స్థాయిలో పెను ప్రకంపనలు సృష్టించాయి.
ఇందులో నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ ఇండియా అత్యంత కీలకమైనది. ఇప్పుడు భారతదేశం మరో దశ మార్పుకు తెరతీసింది. ఇది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే, అనుసరించే మార్పు. అవును, భారతదేశంలో నగదు లేదు. ఆర్బీఐ నోట్లను ముద్రించే కాన్సెప్ట్ లేదు. ఎవరి దగ్గర నగదు లేదు, వ్యాపారం లేదు. ఏదైనా ఉంటే డిజిటల్ కరెన్సీ మాత్రమే. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.
కోల్‌కతాలో జరిగిన వార్షిక జీ30 అంతర్జాతీయ బ్యాంకింగ్ సెమినార్‌లో మాట్లాడుతూ శక్తికాంత దాస్ ఈ పేలుడు సమాచారాన్ని అందించారు. భారతదేశంలో ఇకపై నగదు, నగదు లావాదేవీలు ఉండవు. అంతా డిజిటల్

# కొకైన్ ఎక్కడిది!?

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో మిస్టరీ
- కొకైన్ ఎక్కడి నుంచి వచ్చింది?
- రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ స్వీకరించినట్లు పరీక్షల్లో పాజిటివ్
- విచారణకు హాజరుకాని విజయ్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీలో పాల్గొన్న రాజ్ పాకాల స్నేహితుడు, కొకైన్ తీసుకున్నట్లు తేలిన విజయ్ మద్దూరి సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకాలేదు.
ఇప్పటికే వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. ఫామ్‌హౌజ్‌లో గేమ్ ఆడినట్లు దర్యాప్తులో తేలితే మరో కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ఫామ్‌హౌజ్‌లో పార్టీ జరుగుతోందని సమాచారం అందుకున్న పోలీసులు శనివారం అర్ధరాత్రి అక్కడికి వెళ్లి సోదాలు నిర్వహించిన సమయంలో అక్కడున్న మొబైల్‌ను ఓ మహిళ దాచి పెట్టింది. దానిని ఆదివారమే విజయ్ మద్దూరి పోలీసులకు అప్పగించారు. అందులో ఉన్న సమాచారం అధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొకైన్ తీసుకొచ్చి విజయ్ మద్దూరికి ఎవరు ఇచ్చారన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# జగన్‌కు జైలు జీవితం తప్పదు

- జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన యనమల
- రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే
- వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఉదాహరణ
- జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఎన్సీఎల్టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయాడు.. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు.. జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకేనని యనమల అన్నారు. ఇది ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశాడు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదం.
షర్మిలకు ఇచ్చిన రూ. 200 కోట్లు జగన్ మోహన్ రెడ్డికి ఎక్కడివి అంటూ యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. 10ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్ గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి..? ఒక ఆర్థిక

# ప్రాణం తీసిన మోమోస్

- నందినగర్ వారాంతపు సంతలో చికెన్ మోమోస్ కొన్న వారికి అస్వస్థత
- సింగాడికుంటకు చెందిన వివాహిత రేష్మా మృతి
- 60 మందికి పైగా అస్వస్థత

2





## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డికి బాధ్యతలు
- నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి నియామకం
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియామకం



2

## ధంతేరాస్ ముందు భారీగా తగ్గిన బంగారం ధర

- పసిడి ప్రియులకు నిజంగా శుభవార్త
- పది గ్రా.లపై రూ.500 తగ్గిన గోల్డ్‌రేట్



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ధంతేరాస్ ముందు పసిడి ప్రియులకు నిజంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఈమధ్య భారీగా పెరుగుతున్న బంగారం ధర సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఆదివారం 80,290 ఉండగా సోమవారం 79, 800రూపాయలు పలుకుతోంది.అంటే బంగారం ఏకంగా తులానికి రూ.490 తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర ఆదివారం 73,600 ఉండగా

## ముగ్గురు మాజీలు వైసీపీకి గుడ్‌బై?

- మాజీ వైద్యశాఖ మంత్రి విడుదల రజని,మాజీ హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత, మరో మంత్రి
- ముత్తినేని శ్రీనివాసరావు వైసీపీ నుంచి జంప్?
- కొన్నాళ్లుగా పార్టీ కార్యకలాపాలకు దూరం..
- టీడీపీలో చేరాలా.. లేక జనసేనా.. అన్న సందిగ్ధత

2







# సీఎం సెక్యూరిటీలో కీలక మార్పులు

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్
- ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో కీలక మార్పులు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్

# చికెన్ ముక్క ఇరుక్కుని చిన్నారి మృతి

- రాజంపేట మండలం మన్నూరులో దుర్ఘటన
- పొరపాటున కింద పడ్డ చికెన్ ముక్కను తినేందుకు ప్రయత్నించిన చిన్నారి సుశాంక్
- ముక్క పెద్దదిగా ఉండటంతో గొంతులో ఇరుక్కుపోయి ఊపిరాడక మృతి



**రాజంపేట-నవభూమి:** ఆదివారం నాడు ఆనందంగా ఇంట్లో బుడి బుడి అడుగులతో కేరింతలు కొడుతున్న చిన్నారి ఉన్నట్లుండి అనంత లోకాలకు వెళ్లిపోయాడు. అప్పటివరకు బిడ్డ నవ్వులు, అల్లరితో మురిపోయిన తల్లిదండ్రులు ఒక్కసారిగా తమ పేగు బంధం తెగిపోయిందనే వార్త తెలిసి గుండలు పగిలేలా రోదించారు. విగతజీవిగా జీవిగా మారిన తమ బిడ్డ మృతదేహంపై పడి గగ్గోలుపెట్టారు. వివరాల్లోకి వెళితే.. చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుని 2 ఏళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మన్నూరులో చోటు చేసుకుంది. ఆదివారం కావడంతో కృష్ణయ్య, మణి దంపతులు ఇంట్లో చికెన్ వండారు. అయితే పొరపాటున కింద పడ్డ చికెన్ ముక్కను సుశాంక్ తినేందుకు ప్రయత్నించాడు. కానీ ఆ ముక్క పెద్దిగా ఉండటంతో గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు చికెన్ ముక్క గొంతులో ఇరుక్కోవడంతోనే చిన్నారి మరణించినట్లు ధృవీకరించారు.

# సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తే 2 కోట్లిస్తా

ఎర్రవెల్లి గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకుంటే రెండు కోట్లిస్తానన్న పూల మద్దిలేటి

2



**అలంపూర్-నవభూమిబ్యూరో:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవెల్లి గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా సర్పంచ్ గా తనను ఎన్నుకుంటే ఏకంగా ఒకేసారి 2 కోట్లు ఇస్తానని ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చెప్పడం..సోషల్ మీడియాలో వచ్చిన పోస్టు వైరల్ అవుతుంది. గ్రామానికి చెందిన పూల మద్దిలేటి అనే వ్యక్తి సర్పంచ్ గా తనను ఎన్నుకోవాలని ఎర్రవెల్లి గ్రామ ప్రజలకు తెలియజేశారు. పోటీ లేకుండా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి చేస్తానని, రెండు కోట్ల రూపాయలను పంచాయతీ పరిధిలోని ప్రజలకు పండగల సందర్భంగా

# వేణుస్వామికి తెలంగాణ హైకోర్టు భారీ షాక్

- వారంలోగా చర్యలు తీసుకోవాలని
- మహిళా కమిషన్‌కు హైకోర్టు ఆదేశం
- నాగచైతన్య,శోభితా విడిపోతారంటూ జ్యోతిష్యం చెప్పిన వేణుస్వామి
- ఫిల్మ్ జర్నలిస్టు అసోసియేషన్ ఫిర్యాదు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామికి తెలంగాణ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. వన్ వీక్ లోపు యాక్షన్ తీసుకోవాలని ఉమెన్ కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. హీరో నాగచైతన్య, శోభితా ఎంగేజ్మెంట్ సమయంలో వారు విడిపోతారని వేణుస్వామి జ్యోతిష్యం చెప్పడంతో కాంట్రవర్సీకి దారితీసింది. వేణుపై ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదు మేరకు తమ ముందు హాజరు

# వైసీపీ రహస్యాలు బట్టబయలు?

- వైసీపీకి మరో బిగ్ షాక్ -
- గుట్టు విప్పేలా సర్కార్ కీలక ఆదేశాలు
- గత ప్రభుత్వ హయాంలో విడుదలైన జీఓలు ఇప్పుడు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్
- జీఓలు రహస్యంగా ఉంచిన అప్పటి సర్కార్

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీలో అధికా రం కోల్పోయిన తర్వాత వైసీపీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. ఇప్పటికే పలు అంశాల్లో కూటమి ప్రభుత్వం విపక్ష వైసీపీకి షాకులిస్తోం ది. ఇదే క్రమంలో తాజాగా ఇవాళ మరో అంశంలో కీలక ఉత్తర్వులు జారీ చేసింది.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రహస్యంగా ఉంచిన పలు జీవోల్ని ప్రస్తుత జీవోఐఆర్ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని కూటమి సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు వాటిని వెంటనే అప్ లోడ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది.
వైసీపీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పలు ఉత్తర్వులు రహస్యంగా ఉంచేవారు. వాటిని ప్రత్యేక వెబ్ సైట్ లో ఉంచేవారు. దీంతో ఆ ఉత్తర్వుల్లో ఏముందో ఎవరికీ తెలిసేది కాదు. ఆ తర్వాత ఎప్పుడో వాటి పర్యవసానాలు బయటపడ్డ తర్వాత విషయం అందరికీ తెలిసేది. ఈ నేపథ్యంలో జీవోలు రహస్యంగా ఉంచకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. వీటిపై విచారణ సందర్భంగా హైకోర్టు అప్పటి వైసీపీ సర్కార్ పై అక్షింతలు కూడా వేసింది. అయినా ఏ మార్పూ ఉండేది కాదు.తాజాగా కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పాత జీవోఐఆర్ వెబ్ సైట్ పునరుద్ధరించడంతో పాటు వాటిలోనే అన్ని జీవోలు పెడుతున్నారు. దీనికి కొనసాగింపుగా గతంలో వైసీపీ హయాంలో రహస్యంగా ఉంచేసిన పలు జీవోల్ని కూడా ఇందులోనే అప్ లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ 2008 నుంచి జారీ అయిన అన్ని జీవోల్ని ప్రస్తుత జీవోఐఆర్ వెబ్ సైట్ లో చేయబోతోంది. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. అది జరిగితే వైసీపీ హయాంలో ఇచ్చిన పలు రహస్య ఉత్తర్వులు బయటపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఎస్ఎన్‌డీపీ పనులు సత్ఫలితాలు ఇస్తున్నాయి : ఎమ్మెల్యే దేవిరెడ్డి



హైదరాబాద్-నవభూమి:ఎల్బీనగర్ నియోకవర్గం పరిధిలో ఎస్ఎన్‌డీపీ( పనులు పూర్తి సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి(%మీూా ణవజఱ =వ...ఎ%) అన్నారు. ఎల్బీనగర్ నియోకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీతో పాటుగా పరిసర కాలనీల్లో నిర్మించిన ఎస్ఎన్‌డీపీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చిన్నపాటి వర్షానికి కూడా కాలనీలు జలమయం అయ్యేవని, ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేసిన నేపథ్యంలో కాలనీలన్నీ సురక్షితంగా మారాయని అన్నారు.ఎల్బీనగర్ నియోకవర్గం వ్యాప్తంగా ముంపు ప్రాంతాలన్నీ ఎస్ఎన్‌డీపీ పనులతో సంపూర్ణంగా ముంపు నుంచి విముక్తి అవుతున్నాయన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని, ఇవి పూర్తయితే ఎల్బీనగర్ నియోజకవర్గం ముంపు రహిత ప్రాంతంగా మారుతుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిలక్‌రావు, సుజిత్, చిత్రంసాయి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మారుస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం- నవభూమి:** మలేషియా పర్యటనపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్... రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలించినట్లు వివరించారు. మలేషియా ఆయిల్ పామ్, వ్యవసాయ శాఖ మంత్రులను కలిశామని అన్నారు. ఇవాళ( భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ... .తెలంగాణ మలేషియా మధ్య వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు.తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు 31 జిల్లాల్లో అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఆయిల్ ఫెడ్‌తో పాటు 14 ప్రైవేట్ కంపెనీలకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. తక్కువ ఎత్తు కురచ ఆకు ఎక్కువ దిగుబడులు ఇచ్చే ఆయిల్ పామ్ మొక్కల రకాల కోసం మలేషియాలో వెతికామని అన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా కోకో, వక్క, జాజికాయ, మిరియం సాగు చేయొచ్చని తెలిపారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలకు సబ్సిడీ ఇస్తామని అన్నారు. భారతదేశం ప్రతి ఏడాది లక్ష కోట్లు పైగా విలువైన వంట నూనెలు దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తే దిగుమతులు అవసరం లేదని అన్నారు. మలేషియాలో ఆయిల్ పామ్ సాగులో తెలుసుకున్న అంశాలు ఇక్కడ రైతులకు వివరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

**దిగుమతి సుంకం పెంపుతో...**మరోవైపు.. దిగుమతి సుంకం పెంపుతో పామాయిల్ పండించే రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.14,392గా ఉండగా.. అది టన్నుకు రూ.1,500 నుంచి రూ.1,700 వరకు అదనంగా పెరిగే అవకాశం ఉందని, వెరసి మొత్తంగా ఒక్కో ఆయిల్ పామ్ గెల ధర రూ.16, 500గా పెరిగే అవకాశం ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలి..**తెలంగాణలో ప్రస్తుతం 44,400 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్‌పామ్ గెలలు దిగుబడి వస్తుందని తుమ్మల తెలిపారు. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో తెలంగాణలో పామాయిల్ సాగును పెద్ద ఎత్తున చేపట్టడానికి అవకాశాలు మరింత మెరుగుపడ్డాయని వివరించారు. రైతులు పామాయిల్ సాగు విరివిగా చేపట్టాలని తుమ్మల పిలుపునిచ్చారు. కాగా ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో రైతుల్లో నిరాశ నెలకొందని, ఈ పంట సాగు చేయాలనుకున్నవారిపై ప్రతికూల ప్రభావం చూపిందని అన్నారు.ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు అధిక ధరలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, దిగుమతి చేసుకుంటున్న ముడి పామాయిల్‌పై సుంకాన్ని పెంచాలని ఆ లేఖలో కోరారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోనూ తుమ్మల ప్రత్యేకంగా మాట్లాడారు. స్పందించిన కేంద్రం తాజాగా సుంకాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

## నగదు లావాదేవీలకు చెల్లుచీటి?

**(1వపేజీ తరువాయి)** కరెన్సీ. భవిష్యత్ డిజిటల్ కరెన్సీ నుండి మనం పారిపోలేము.సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ తో అంతర్జాతీ య చెల్లింపులు సులభతరం చేయబడతాయి. అలాగే ఈ చెల్లింపు మరింత ప్రభావవంతంగా ఉంటుంది. తక్కువ ధర, నగదు బదిలీ లేదు, లావాదేవీ ఖర్చులు లేవు. నేరుగా, త్వరితగతిన చెల్లింపులు చేసే అవకాశం ఉంటుందని శక్తికాంత దాస్ తెలిపారు. ఇతర దేశాలు కూడా డిజిటల్ కరెన్సీని అవలంబిస్తే అంతర్జా తీయ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని శక్తికాంత్ దాస్ అన్నారు. ఈ టెక్నాల జీని భారత్ సమర్థంగా వినియోగించు కుంటోంది. ఇది అభివృద్ధి చెందుతున్న సాంకేతికత కాబట్టి ఇది భవిష్యత్తు అని శక్తికాంత్ అన్నారు.

భారతదేశంలో డబ్బు లావాదేవీలు ఇప్పుడు ఎక్కువగా యుపీఐ ద్వారా జరుగుతున్నాయి. బదిలీలు, కొనుగోళ్లు సహా అన్ని లావాదేవీలు ఐ ద్వారా సులభంగా చేయబడతాయి. ఈ డిజిటల్ లావాదేవీ భారతదేశాన్ని పూర్తిగా కవర్ చేస్తుంది. ఈ డిజిటల్ లావాదేవీలకు మరింత భద్రత కల్పించేందుకు అన్ని సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో యుపీఐ ద్వారా 1 బిలియన్ లావాదేవీలు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది రెట్టింపు అవుతుందని శక్తికాంత్ దాస్ తెలిపారు.యుపీఐ చెల్లింపు లేదా డిజిటల్ కరెన్సీ భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు డిజిటల్ కరెన్సీ ద్వారానే వ్యాపారం జరుగుతోంది. ప్రస్తుతం ఇది పూర్తిగా కవర్ కాలేదు. అయితే అంచెలంచెలుగా భారత్‌లో ఎక్కడ చూసినా నగదు లావాదేవీలు పూర్తిగా నిలిచిపోతాయి. నోట్లు, నాణేల చలామణి నిషేధించనున్నారు. అంతా డిజిటల్ కరెన్సీ ద్వారానే జరుగుతుందని శక్తికాంత దాస్ అభిప్రాయపడ్డారు.భారత్‌కు చెందిన నకిలీ నోట్లు చెలామణి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ పలు చర్యలు తీసుకుంది. కానీ నకిలీ నోట్ల బెడదను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాలేదు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, భవిష్యత్తులో సురక్షితమైన సురక్షితమైన లావాదేవీలకు డిజిటల్ కరెన్సీ అవసరం. ప్రస్తుతం డిజిటల్ కరెన్సీ లావాదేవీల్లో భారత్ అగ్రగామిగా ఉంది. చాలా లావాదేవీలు డిజిటల్ కరెన్సీ ద్వారానే జరుగుతాయి. మరికొద్ది రోజుల్లో పూర్తిగా కవర్ అవుతుందని శక్తికాంత దాస్ చెబితే.

## ఈ నగరానికేమైంది!?

**(1వపేజీ తరువాయి)** అప్పటివరకు అక్కడే ఉండి.. పోలీసులు వస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లిపోయారన్న టాక్ కూడా నడిచింది.ఇప్పుడు.. ఈ రెండు అంశాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఆదివారం నుంచి నగరంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించరు. నవంబర్ 27 వరకు నెల రోజులపాటు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ఈ నిబంధనలు నిన్న రాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. అలాగే.. రాజకీయంగా ప్రేరేపిత అల్లర్లు, అనర్థాలు అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని డీజీపీ తెలిపారు. ఈ సెక్షన్ ప్రకారం ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధం ఉంటుంది. వచ్చేనెల వరకు హైదరాబాద్‌లో ధర్నాలు, నిరసనలు ఉండవని స్పష్టం చేశారు. డీజీపీ నిర్ణయంతో రాష్ట్రంలో హైప్రొఫైల్ వ్యక్తుల అరెస్టులు ఉండవచ్చన్న ప్రచారమూ జరుగుతోంది. అందులోభాగంగానే 144 సెక్షన్ విధించారన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఆ మాత్రం కేటీఆర్, కేసీఆర్‌కు తెలీదా



**హైదరాబాద్-నవభూమి:** మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు చట్టాలపైన కనీస పరిజ్ఞానం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పార్టీల్లో 6.5 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్న నిబంధన ఉందన్నారు. 111 జీవోని అతిక్రమిస్తూ రాజ్ పాకాల జన్వాడలో ఇళ్లు ఎలా నిర్మించారని ప్రశ్నించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా అని అడిగారు.

ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేయడానికి ఎలాంటి వారెంటు అవసరం లేదన్నారు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదని.. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసినట్లుగా ఫామ్ హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదన్నారు. జన్వాడ ఫామ్ హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ జరగలేదని స్పష్టం చేశారు. గతంలో జూబ్లీహిల్స్ హైలైఫ్ పబ్‌కు రాజ్ పాకాల యజమాని అని తెలిపారు. డ్రగ్స్ తీసుకునే జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే అని చెప్పుకొచ్చారు. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పుకునే సన్ బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారన్నారు. పార్టీపైన రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావన్నారు. రాజ్ పాకాల తాను డ్రగ్స్ సేవించలేదని నిరూపించుకోవాలన్నారు. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలన్నారు. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చారని... ఇది చాలా సీరియస్ విషయమని చెప్పుకొచ్చారు. జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారం బాంబ్ కాదు.. సెల్ఫ్ గోల్ అని స్పష్టం చేశారు. అసలు బాంబ్‌లు కాళేశ్వరం స్కామ్, విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం, ఈడీ దాడులు, వాహలా లావాదేవీలు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# మా పేర్లు ఎందుకో రావడం లేదు.. షబ్బీర్ అలీ



**హైదరాబాద్-నవభూమి:** జన్వాడ ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపింది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్, లేదు పార్టీ జరిగిందని బీఆర్ఎస్ నేతల మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల పార్టీ ఇచ్చారని.. పార్టీలో డ్రగ్స్ వాడారని పోలీసులు స్పష్టం చేశారు. ఫామ్ హౌస్ నుంచి రాజ్ పాకాల వెళ్లగా, అతని సహచరుడు విజయ్ మద్దూరు పోలీసులకు చిక్కారు. అతనికి వైద్య పరీక్షలు చేయగా కొకైన్ డ్రగ్స్ తీసకున్నారని తేలింది. దీంతో జన్వాడ ఫామ్ హౌస్‌లో ఏం జరుగుతోంది.. విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నారా అని అధికార కాంగ్రెస్ మండిపడింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించింది.

**తప్పుపట్టిన షబ్బీర్ అలీ**

కేటీఆర్ తీరును ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ తప్పు పట్టారు. ' కేటీఆర్‌కు సిగ్గు శరం ఉందా? కేటీఆర్‌కు డ్రగ్స్‌తో సంబంధం ఉన్నట్టు ఉంది. అందుకే డ్రగ్స్ అంశం రాగానే కేటీఆర్ పేరు వస్తోంది. డ్రగ్స్ విషయంలో మా పేర్లు ఎందుకు రావడం లేదు. కేటీఆర్ పేరే ఎందుకు వస్తోంది. కేటీఆర్ ఇప్పటికైనా నార్కో టెస్ట్‌కి వస్తే నిజం తెలుతుంది కదా. జన్వాడ ఫాం హౌజ్ విచిత్రమైంది. పార్టీ జరిగిన దగ్గర ఒక వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నాడని తెలినా కేటీఆర్ బుకాయిస్తున్నాడు. కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎలా పెరిగాయో విచారణ జరపాలి. తెలంగాణ పేరుతో ఎంత లూటీ చేశారో ప్రజలకు తెలియాలి. చట్టం తెలియని వాళ్లు తప్పు చేస్తే ఏమో అనుకోవచ్చు కానీ అన్ని తెలిసిన వాళ్లు ఎలా తప్పు చేస్తారు అని' షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## వేణుస్వామికి తెలంగాణ

**(1వపేజీ తరువాయి)**కావాలని గతంలో వేణు స్వామిని రాష్ట్ర మహిళా కమిషన్ ఆదేశించింది. అయితే కమిషన్ కు ఆ అధికారం లేదంటూ వేణు స్వామి స్టే తెచ్చుకున్నారు. సోమవారం ఆ స్టే ఎత్తివేస్తూ మహిళా కమిషన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని పేర్కొన్న హైకోర్టు స్పష్టం చేసింది. వారం రోజుల్లో వేణుపై తదుపరి చర్యలు తీసుకోవాలని కమిషన్ ను హైకోర్టు ఆదేశించింది.తను గతంలో చెప్పినట్లు సమంత, నాగ చైతన్య విడిపోయినట్లుగానే.. శోభిత దూలిపాళ్ల, నాగచైతన్య కూడా విడిపోతారంటూ వేణుస్వామి సోషల్ మీడియాలో ద్వారా తెలిపాడు. గ్రహబలం, పేరుబలం, జాతక బలం అని రకరకాల కారణాలు చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితుల య్యారు.పురపాలక శాఖ డైరెక్టర్‌గా టీకే శ్రీదేవి, సీసీఎల్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మంద మకరందు, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా జెడ్‌కే హనుమంతు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్.హరీశ్ బదిలీ అయ్యారు.

విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా ఆయేషా మస్రత్, డెయిరీ కార్పొరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్, ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా ఎస్.క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవి, వికారాబాద్ డీఎఫ్ఓగా జి.జ్ఞానేశ్వర్‌లను బదిలీ చేశారు.రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మిని బదిలీ చేశారు. కొర్రా లక్ష్మికి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. క్రీడాశాఖ సంచాలకులుగా సోనీ బాలదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## ముగ్గురు మాజీలు వైసీపీకి గుడ్‌బై?

**గుంటూరు-నవభూమిబ్యూరో:** వైసీపీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ఈ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత నేతలు గుడ్ బై చెబుతున్నారు. పదుల సంఖ్యలో నేతలు పార్టీకి దూరమయ్యారు.

అందులో తాజా మాజీ మంత్రులు ఎక్కువగా ఉన్నారు. ఇటీవల మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆమె బాటలో మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ఇద్దరు పార్టీని వీడుతారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. అయితే పదవులుఉన్నవారు సైతం పార్టీని వీడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు తాజా మాజీ మంత్రులు సైతం పార్టీ నుంచి బయటికి వస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మేకతోటి సుచరిత, విడదల రజిని పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఈ ముగ్గురు పార్టీ కార్యకలాపాలకు సైతం దూరంగా ఉన్నారు. హై కమాండ్ తీరుపై ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. కూటమి పార్టీలకు టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.

అయితే తాజాగా ఉత్తరాంధ్ర సమన్వయకర్తగావిజయసాయిరెడ్డిని జగన్ నియమించిన సంగతి తెలిసిందే.అయితే గతంలో మంత్రిగా ఉన్న అవంతి శ్రీనివాస్ ఎటువంటి అధికారాలు చలాయించలేదు. దీనికి విజయసాయిరెడ్డి వైఖరి కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు తిరిగి అదే విజయసాయిరెడ్డిని సమన్వయకర్తగా నియమించడంపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అందుకే పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్లిపోవడమే మేలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే టిడిపిలో చేరాలా? జనసేనలోకి వెళ్లాలా? అని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# ప్రాణం తీసిన మోమోస్

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. బంజారాహిల్స్ నందినగర్ లో మోమోస్ తిని ఓ మహిళ మృతి చెందింది. మరో 60 మంది అస్వస్థతకు గురయ్యారు. బాధితులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ఘటనపై బాధితులు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు.నందినగర్ వారాంతపు సంతలో చికెన్ మోమోస్ కొనుగోలు చేసి తిన్న వారికి ఫుడ్ పాయిజన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో 60 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. సింగాడికుంటకు చెందిన ఓ వివాహిత మృతి చెందింది. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమచారం. బాధితులు నగరంలోని పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పలువురి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఈ ఘటనపై పోలీసుల విచారణ చేపట్టారు. వారాంతపు సంతలో మెమోస్ పెట్టారనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

బంజారాహిల్స్ పీఎస్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం నాడు జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. ఇక్కడ మోమోస్ కొనుగోలు చేసిన సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం (31), ఆమె పిల్లలు, స్థానికంగా సుమారు 50 మంది వీటిని తిని అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 10 మంది మైనర్లు ఉన్నారు. మోమోస్ తిన్న వారందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు కావడంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చికిత్స కోసం చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

మోమోస్ తిన్న రేష్మ బేగం ఆరోగ్యం విషమించడంతో ఆమెను నిమ్స్ ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందింది. ఈ ఘటనపై బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మోమోస్‌తో పాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

**ముత్తారం కేజీబీవీలో 53 మంది విద్యార్థినులకు అస్వస్థత**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 53 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గడ్డి మందు పీల్చడంతో విద్యార్థినులు తీవ్రఅవస్వస్థకు గురికావడంతో వారిని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థినులు తీవ్రమైన దగ్గు, తలనొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గడ్డి మందు పీల్చడం వల్లే బాలికలకు ఇలా అయ్యిందని కేజీబీవీ నిర్వాహకులు అంటున్నారు. అయితే గడ్డి మందు చల్లాక పిల్లలతో ఆ గడ్డిని పీకించారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బాలికలు అనారోగ్యానికి గురవ్వడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

కేజీబీవీ బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన చికిత్స అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా దవాఖానలో అస్వస్థతకు గురైన బాలికలను మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం పరామర్శించారు. వార్డెన్ సమాచారంతో అస్వస్థతకు గురైన 53 మంది బాలికలను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించామన్నారు.

అయితే విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని మంత్రి శ్రీధర్ తెలిపారు. హాస్టల్ సమీపంలోని డంప్ యార్డ్‌ను తరలించాలని అధికారులకు ఆదేశించారు. 53 మంది బాలికల ఆరోగ్యం మెరుగుపడిందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేజీబీవీ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని మంత్రి తెలిపారు.

## జగన్‌కు జైలు జీవితం తప్పదు

**(1వపేజీ తరువాయి)**నేరస్తుడు 11ఏళ్లుగా బెయిల్ పై ఉండటమేమిటి అంటూ యనమల ప్రశ్నించారు. 136డిశ్చార్జి పిటీషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఇలా న్యాయవ్యవస్థకు, దర్యాప్తు సంస్థలకే పెనుసవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.

జగన్ తీరుతో ఇప్పటికే అనేకమంది వైసీపీని వీడుతున్నారు. సురక్షిత ఆశ్రయంకోసం వేరే పార్టీల్లో చేరుతున్నారు. ఇక భవిష్యత్ లో జగన్మోహన రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో పోటీపడి వైసీపీ నుంచి దూకేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకుతోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో జగన్ తో ఉంటే అది ఆత్మహత్యా సదృశ్యమేనని యనమల రామకృష్ణుడు అన్నారు.

కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు.. అన్నగా చెల్లెళ్లను మోసం చేశాడు.. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు.. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు. అవినాష్ రెడ్డిని కాపాడటంకోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశాడు. చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదు, ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యాడు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నాడు, వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయి. ఇప్పుడు ఏకంగా తల్లినీ, చెల్లిని ఏడిపిస్తున్నాడు. సీఎంగా గత ఐదేళ్లలో 8లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశాడని జగన్ మోహన్ రెడ్డిపై యనమల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

## ధంతేరాస్ ముందు భారీగా తగ్గిన

**(1వపేజీ తరువాయి)** సోమవారం 73,150 ఉంది. 22 క్యారెట్ల బంగారం పది గ్రాములపై 450 రూపాయల వరకు తగ్గింది.బంగారం ధర పది గ్రాములపై దాదాపు రూ. 500 తగ్గింది. అయినప్పటికీ అక్టోబర్ నెల ఆరంభానికి ఇప్పటికీ పోల్చినట్లయితే భారీగా పెరిగింది. అక్టోబర్ 1వ తేదీ 24 క్యారెట్ల బంగారం ధర రూ. 76, 910రూపాయలు ఉంది. అక్టోబర్ 28న 79,800గా ఉంది.అంటే నెల ఆరంభానికి ఇప్పటికీ 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములపై 2890 పెరిగింది. ఒక నెలలో బంగారం ధర దాదాపు 3000 రూపాయలు పెరిగే దిశగా వెళ్తోంది. జూన్, జులై నెలల్లో బంగారం ధరల్లో తగ్గుదల కనిపించింది.ఆ తర్వాత ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ ఇలా వరుసగా 3 నెలల నుంచి బంగారం ధర పైపైకి ఎగబాకుతోంది. అక్టోబర్ నెలలో 24క్యారెట్ల బంగారం ధర ఇప్పటి వరకు 3.76 శాతానికి పెరిగింది. ఇప్పటి వరకు ప్రపంచంలో ఏడుసార్ల రెసిషన్ వచ్చింది.ఐదుసార్లు బంగారంలోకి భారీగా పెట్టుబడులు రావడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. వెండి ధరల్లో మాత్రం సోమవారం ఎలాంటి మార్పు లేదు. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,07,000 రూపాయలు పలుకుతోంది.

## కొకైన్ ఎక్కడిది!?

**(1వపేజీ తరువాయి)** రాజ్ పాకాల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పోలీసుల నోటీసుల నేపథ్యంలో రాజ్ పాకాల హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. పోలీసుల ఎదుట హాజయ్యేందుకు ఆయనకు రెండు రోజుల సమయం ఇచ్చింది. రాజ్ పాకాల తరపున మయూర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇంట్లో పార్టీ చేసుకుంటే అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారన్నారు. ఆయన సంస్థలో పని చేసే ఉద్యోగికి డ్రగ్స్ పాజిటివ్ వస్తే రాజ్ పాకాలను నిందితుడిగా చేర్చారని కోర్టుకు వివరించారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని, ఇవాళ ఉదయం 9.30కి నోటీసులు ఇచ్చి.. 11 గంటలకు విచారణకు రమ్మన్నారని కోర్టుకు తెలిపారు.పోలీసుల తరఫున అదనపు ఏజీ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపించారు. అరెస్టు చేస్తామని తాము ఎక్కడా చెప్పలేదని, ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా మద్యం బాటిళ్లు లభించడంతోపాటు విజయ్ మద్దూరి అనే వ్యక్తికి డ్రగ్స్ పరీక్షలో పాజిటివ్ వచ్చిందని చెప్పారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, నిబంధనల ప్రకారమే రాజ్ పాకాలకు 41ఏ నోటీసులు ఇచ్చామని వివరించారు. దర్యాప్తులో తీవ్ర నిర్ణయాలేమీ తీసుకోబోమని కోర్టుకు తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం పోలీసుల ఎదుట హాజరయ్యేందుకు పిటిషనర్‌కు రెండు రోజుల గడువు ఇచ్చింది. చట్టప్రకారం ముందుకెళ్లాలని పోలీసులను ఆదేశించింది.

## సీఎం సెక్యూరిటీలో కీలక


**(1వపేజీ తరువాయి)** రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలం టూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే.దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికా రులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.

## సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తే 2 కోట్లిస్తా

**(1వపేజీ తరువాయి)** ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. గతంలో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల వరకు ఖర్చు అయి ఉంటదని, అందుకేనేమో ఏకంగా ఒకేసారి రెండు కోట్లు ఇస్తానని ఈ అభ్యర్థి చెప్పడం కరెక్టే అని ఎర్రవల్లి గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 29 । అక్టోబర్ । 2024



# కోప్రి పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి మహారాష్ట్ర సీఎం నామినేషన్..



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర ముఖ్య మంత్రి, షిండే వర్గం శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే కోప్రీ-పచ్‌పఖడీ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, కుటుంబసభ్యులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన ఆయన.. అక్కడ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నామినేషన్‌ల పర్వం మొదలైంది. వివిధ పార్టీల అభ్యర్థులు ఆయా పార్టీలు తమకు కేటాయించిన స్థానాల్లో నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. వీరికి తోడు పలువురు స్వతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నారు. కాగా మహారాష్ట్రలో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటముల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. బీజేపీ, షిండే వర్గం శివసేన, అజిత్‌పవార్ వర్గం ఎన్సీపీ మహాయుతి కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అదేవిధంగా ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన, కాంగ్రెస్, శరద్‌పవార్ వర్గం ఎన్సీపీ మహా వికాస్ అఘాడీ కూటమిలో ప్రధాన పార్టీలుగా కొనసాగుతున్నాయి.

## ఎమ్మెల్యే పదవికి మహారాష్ట్ర మాజీ సీఎం నామినేషన్.. ఎక్కడి నుంచి అంటే..!



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్ కరాద్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లిన పృథ్వీరాజ్ చవాన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. కాగా మహారాష్ట్ర, జార్కండ్ రాష్ట్రాల్లో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జార్కండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. మహారాష్ట్రలోని 288 స్థానాలకు ఒకే విడతలో నవంబర్ 20 పోలింగ్ నిర్వహించనున్నారు. రెండు రాష్ట్రాల్లో ఈ నెల 23న ఓట్లను లెక్కించి, ఫలితాలను వెల్లడించనున్నారు. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉంది. మొత్తం ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా ఏర్పడి పోటీపడుతున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఒక్కటిగా ఉన్న శివసేన, ఎన్సీపీ పార్టీలు చీలకల వల్ల ఈ సారి రెండేసి పార్టీలుగా మారాయి. ఏక్‌నాథ్ షిండే శివసేనను, అజిత్‌పవార్ ఎన్సీపీని చీల్చారు.

## 'ఉత్తరప్రదేశ్‌లో గాలి కాలుష్యానికి పాకిస్థాన్ కారణం'.. అధికారి ఆరోపణ



**లక్నో-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని మూడు నగరాల్లో గాలి కాలుష్యానికి పాకిస్థాన్ కారణమని కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆరోపించారు. పొరుగుదేశంలో వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టడం వల్ల గ్రేటర్ నోయిడా, నోయిడా, ఘజియాబాద్‌లో గాలి విషపూరితంగా మారిందన్నారు. ఈ మూడు నగరాల్లో గాలి నాణ్యత సూచి (ఏక్యూఐ) దారుణంగా పడిపోయింది. నోయిడాలో 304, గ్రేటర్ నోయిడాలో 312, ఘజియాబాద్‌లో 324 మేర ఏక్యూఐ నమోదైంది. కాగా, గ్రేటర్ నోయిడాలోని ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి డీకే గుప్తా గాలి కాలుష్యం గురించి మీడియాతో మాట్లాడారు. 'ఈ ఏడాది నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్‌లో ఒకే రోజు గాలి నాణ్యత సూచి దారుణంగా పడిపోవడం ఇదే మొదటిసారి. మన పొరుగు దేశం పాకిస్థాన్‌ను నిందించాల్సిన అవసరం ఉంది. ఆ దేశంలో పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల ఈ మూడు నగరాల్లో గాలి విషపూరితంగా మారింది' అని అన్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్ నుంచి 500 కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్ ఉన్నది. దీంతో ఆ రాష్ట్రంలో గాలి కాలుష్యానికి పొరుగు దేశం కారణమని కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆరోపించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులపై మరో ఏడాది నిషేధం పొడిగింపు



**కోల్‌కతా-నవభూమి:** గుట్కా, పాన్ మసాలాపై నిషేధాన్ని(పశ్చిమ బెంగాల్ సర్కారు మరో ఏడాది పొడిగించింది. పొగాకు లేదా నికోటిన్‌తో తయారు అయ్యే గుట్కా, పాన్ మసాలా లాంటి వాటిని తయారు చేసినా, దాచిపెట్టినా, అమ్మినా నేరంగా పరిగణించనున్నారు. నవంబర్ 7వ తేదీ నుంచి ఈ నిషేధ ఆదేశాలు అమలుకానున్నాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ అక్టోబర్ 24వ తేదీన ఆ ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా.. ఈ ఆదేశాలు ఇచ్చినట్లు ప్రభుత్వం చెప్పింది. ఫుడ్ సేఫ్టీ చట్టంలోని సెక్షన్ 30, స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఫుడ్ సేఫ్టీ కమీషనర్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## ముంబై రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. ఘటనకు ముందు సీసీటీవీ దృశ్యాలు వైరల్



**ముంబై-నవభూమి:** ముంబైలోని బాంద్రా రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. యూపీలోని గోరఖ్‌పూర్ వెళ్లే అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాంపైకి వస్తుండగా, అందులో ఎక్కడానికి పెద్దయెత్తున ప్రయాణికులు ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.
అయితే, తొక్కిసలాట ఘటనకు ముందు ప్లాట్‌ఫామ్‌పై ప్రయాణికుల రద్దీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటకు వచ్చింది. ఆ సమయంలో అక్కడ ఇసుకేస్తే రాలనంత జనంతో ప్లాట్‌ఫామ్ మొత్తం కిక్కిరిసోయింది. రైలు ఎక్కేందుకు ప్రయాణికులంతా ఒక్కసారిగా తోసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు కనిపించింది.


# రూ.8 కోట్ల కోసం.. ప్రియుడు, మరో వ్యక్తితో కలిసి భర్తను చంపిన భార్య



**బెంగళూరు-నవభూమి:** చిన్నతనంలో పేదరికం అనుభవించిన ఒక మహిళ లగ్జరీగా బతకాలని భావించింది. వ్యాపార వేత్తను రెండో పెళ్లి చేసుకున్నది. అతడి డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపింది. తనకు రూ.8 కోట్లు ఇవ్వాలని భర్తను అడిగింది. అతడు నిరాకరించడంతో ప్రియుడు, మరో వ్యక్తితో కలిసి హత్య చేసింది. మరో రాష్ట్రంలో మృతదేహాన్ని పడేసి నిప్పంటించింది. చివరకు పోలీసుల దర్యాప్తులో దొరికిపోయింది. అక్టోబర్ 8న కర్ణాటకలోని కొడగు జిల్లా కాఫీ తోటలో ఒక వ్యక్తి కాలిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఎరుపు రంగు మెర్సిడెస్ బెంజ్ కారు అక్కడ అనుమానాస్పదంగా తిరిగినట్లు గుర్తించారు. ఆ కారు ఎవరిదో తెలుసుకునేందుకు తుమకూరు వరకు 500కుపైగా సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. చివరకు కారు నంబర్ ప్లేట్‌ను కనుగొన్నారు. హైదరాబాద్‌కు చెందిన 52 ఏళ్ల వ్యాపారవేత్త రమేష్ పేరుతో ఆ కారు రిజిస్టర్ అయినట్లు గుర్తించారు.
కాగా, కర్ణాటకలోని కొడగు పోలీసులు తెలంగాణ పోలీసులను సంప్రదించారు. రమేష్ అదృశ్యమైనట్లు భార్య అయిన 29 ఏళ్ల నిహారిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుసుకున్నారు. అయితే రమేష్ హత్యలో ఆమె పాత్ర ఉన్నట్లు కొడగు పోలీసులు అనుమానించారు. ఆమెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. రూ.8 కోట్ల ఆస్తి కోసం ప్రియుడైన వెటర్నరీ డాక్టర్ నిఖిల్, గతంలో జైలులో పరిచయమైన అంకుర్ సహాయంతో భర్త రమేష్‌ను హత్య చేసినట్లు ఆమె ఒప్పుకున్నది.
మరోవైపు అక్టోబర్ 1న హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో ఊపిరాడకుండా చేసి రమేష్‌ను చంపినట్లు కొడగు పోలీస్ అధికారి తెలిపారు. నిందితులు అతడి ఇంటికి చేరుకుని డబ్బు తీసుకున్నారని చెప్పారు. ఆ తర్వాత రమేష్ మృతదేహంతో అతడి కారులో బెంగళూరుకు ప్రయాణించారని వివరించారు. బంకులో పెట్రోల్ నింపుకున్న తర్వాత కొడగు జిల్లా సుంటికొప్ప సమీపంలోని కాఫీ తోటలో రమేష్ మృతదేహానికి నిప్పంటించారని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాత ముగ్గురు నిందితులు హైదరాబాద్‌కు చేరుకున్నారని, మూడు రోజుల తర్వాత తన భర్త కనిపించడంలేదని నిహారిక ఫిర్యాదు చేసిందని చెప్పారు. కాగా, నిహారిక చిన్నప్పుడు పేదరికం వల్ల చాలా ఇబ్బందిపడినట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. 16వ ఏటా ఆమె తండ్రి మరణించడంతో తల్లి రెండో పెళ్లి చేసుకున్నదని చెప్పారు. చదువులో రాణించిన నిహారిక ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగంలో చేరిందని అన్నారు. ఒక వ్యక్తిని పెళ్లాడిన ఆమె ఒక బిడ్డకు తల్లి అయ్యిందని తెలిపారు. ఆ తర్వాత భర్త నుంచి విడిపోయిందని చెప్పారు. హర్యానాలో ఉన్నప్పుడు ఆర్థిక మోసానికి పాల్పడి జైలుకు కూడా వెళ్లిందని అన్నారు. జైలులో అంకుర్ పరిచయమైనట్లు వెల్లడించారు.
మరోవైపు జైలు నుంచి విడుదలైన తర్వాత హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త రమేష్‌తో నిహారికకు రెండో పెళ్లి జరిగినట్లు పోలీసులు తెలిపారు. అతడికి కూడా ఇది రెండో వివాహమని చెప్పారు. నిహారికకు రమేష్ విలాసవంతమైన జీవితాన్ని అందించాడని చెప్పారు. అయితే లగ్జరీ లైఫ్‌కు అలవాటు పడిన ఆమె రమేష్‌ను రూ.8 కోట్లు అడిగిందని, అంత డబ్బు ఇచ్చేందుకు భర్త నిరాకరించడతో అతడి ఆస్తి కోసం హత్య చేయాలని ప్లాన్ వేసిందన్నారు. రిలేషన్‌షిప్‌లో ఉన్న వెటర్నరీ డాక్టర్ నిఖిల్, జైలులో పరిచయమైన అంకుర్‌తో కలిసి రమేష్‌ను హత్య చేసి 800 కిలోమీటర్ల దూరంలో మృతదేహాన్ని పడేసి కాల్చివేశారని పోలీస్ అధికారి వివరించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కేసు

## రష్యా-ఉక్రెయిన్ చర్చలు భారత్‌లో?

# ప్రపంచంలోనే కీలక పరిణామం



రెండున్నరేళ్లుగా జరుగుతోంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఇంకా ముగింపునకు దారి కనిపించడం లేదు.. ఉక్రెయిన్ కు పశ్చిమ దేశాలు ఆయుధాలు సరఫరా చేస్తూ వస్తుండగా.. రష్యా చివరకు ఉత్తర కొరియా సైనికులనూ దింపుతోంది. ఇప్పటికే ఉక్రెయిన్ లోని 40 శాతం భూభాగాన్ని ఆక్రమించేసింది. ఇక జూలైలో భారత ప్రధాని మోదీ రష్యాలో పర్యటించి ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ ను ఆలింగనం చేసుకున్నారు. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఉక్రెయిన్ కూ వెళ్లి జెలెన్ స్కీతోనూ సమావేశం అయ్యారు మోదీ. ఇలా ఈ రెండు దేశాల్లోనూ పర్యటించిన ఏకైక నాయకుడు మోదీనే కావడం విశేషం. టీవీకే పార్టీ అధినేత విజయ్ కు జనసేన పార్టీ అధినేత విషెస్ ఇవే! శాంతి దూత మోదీ..? ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో తమది తటస్థ పక్షం కాదని.. శాంతి పక్షం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ రెండు దేశాల సంఘర్షణలో మొదటినుంచి భారత్ సంయమనం పాటిస్తోంది. అంతేకాక ప్రపంచంలో పుతిన్ ను నిలువరించే శక్తి కేవలం మోదీకి మాత్రమే ఉందనేది అభిప్రాయం. దీనికితగ్గట్లే వీరిద్దరూ చాలా సన్నిహిత మిత్రుల్లా కనిపిస్తుంటారు. కాగా, యుద్ధాన్ని ఆపేందుకు తాము సాధ్యమైనంత సాయం చేస్తామని ఇప్పటికే మోదీ ప్రకటించారు. మోదీ ఆపగలరు.. ట్రంప్ రెచ్చగొడతారు.. తాజాగా జెలెన్ స్కీ సైతం.. తమపై రష్యా యుద్ధాన్ని ఆపే శక్తి భారత ప్రధాని మోదీకి ఉందన్నారు. భారత మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. మోదీకి ప్రపంచవ్యాప్తంగా గొప్ప గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అంతేకాదు.. రష్యా-ఉక్రెయిన్ చర్చలు భారత్ లోనే జరగొచ్చని కూడా జెలెన్ స్కీ వ్యాఖ్యానించారు. అయితే, రష్యా చౌకగా భారత్‌కు సరఫరా చేస్తున్న ఇంధనం కొనుగోళ్లను ఆపితే రష్యా దూకుడుకు మోదీ కళ్లెం వేయగలరని మెలిక పెట్టారు. అమెరికా ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే మాత్రం రష్యాకు పట్టపగ్గాలు ఉండవని జెలెన్ స్కీ ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ రష్యాకు సైనిక సాయం చేస్తారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాము రూపొందించిన విజయ ప్రణాళిక (విక్టరీ ప్లాన్)పై ప్రపంచ దేశాలు తక్షణం చర్చలు జరపాలని కోరారు. యుద్ధ బాధిత దేశం.. శాంతి సందేశం రష్యా చేస్తున్న దాడులతో 50 లక్షల కోట్లకు పైగా నష్టపోయిన ఉక్రెయిన్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. అంతగా యుద్ధ బాధిత దేశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థితో చర్చలు ఎంతో కీలకం అని అంటున్నారు జెలెన్ స్కీ. నవంబరులో రెండో ప్రపంచ శాంతి సదస్సుకు ముందు తమను తాము సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. కాగా, ఉక్రెయిన్ తన మొదటి శాంతి శిఖరాగ్ర సమావేశాన్ని స్విట్జర్లాండ్‌లో నిర్వహించింది. సహజంగా రష్యా ఇందులో పాల్గొనలేదు. 92 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. నాటోకు ఆహ్వానమైనా ఇవ్వండి.. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి కారణమైన నాటో సభ్యత్వం ఇంకా ఉక్రెయిన్ కు దక్కనేలేదు. అయితే, ఆ సభ్యత్వాన్ని తాము వెంటనే కోరడం లేదని, ఆహ్వానం మాత్రమే అడుగుతున్నామని జెలెన్ స్కీ పేర్కొన్నారు. ఇటీవల నాటోలోని ఏడు దేశాలు ఉక్రెయిన్ కు సభ్యత్వంపై వ్యతిరేకతతో ఉన్నట్లు కథనాలు వచ్చాయి. యుద్ధం మొదలయ్యాక ఫిన్లాండ్ వంటి దేశాలకు నాటో సభ్యత్వం లభించినా ఉక్రెయిన్ కు మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. కాగా, రష్యా ఇటీవలి కాలంలో అత్యాధునిక ఆయుధాలతో ఉక్రెయిన్ పై దాడులు చేస్తోంది. తమకూ భారీగా ఆయుధాలు కావాలని పశ్చిమ దేశాలను జెలెన్ స్కీ కోరుతున్నారు. 5 వ్యూహాత్మక ఎయిర్ డిఫెన్స్ లను ఇస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు. దీన్ని ట్రంప్ తప్పుబట్టారు.

## ఆధార్‌కు వ్యతిరేకంగా పోరాడిన న్యాయమూర్తి కేఎస్ పుట్టస్వామి మృతి



**బెంగుళూరు-నవభూమి:** ఆధార్ స్కీమ్‌కు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేసిన కర్నాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి కేఎస్ పుట్టస్వామి కన్నుమూశారు. 2012లో ఆధార్ నమోదుకు వ్యతిరేకంగా ఆయన సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేశారు. ఎటువంటి శాసనపరమైన మద్దతు లేకుండానే ఆధార్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన ఆరోపించారు. అక్టబోర్ 28వ తేదీన ఆయన తన నివాసంలో తుది శ్వాస విడిచారు. 98 ఏళ్ల వయసున్న పుట్టస్వామి.. ఫిబ్రవరి 8వ 1926లో జన్మించారు. మైసూరులోని మహారాజ కాలేజీ, బెంగుళూరులోని లా కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1952లో ఆయన అడ్వకేట్‌గా నమోదు చేసుకున్నారు. హైకోర్టుకు ప్రభుత్వ అదనపు అడ్వకేట్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆధార్‌ను తప్పనిసరి చేయడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆ అంశంలో ప్రైవసీ హక్కు కోసం ఆయన పోరాటం చేశారు. ప్రైవసీ అనేది ప్రాథమిక హక్కు అన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుపై మీటింగ్.. విపక్ష ఎంపీల వాకౌట్




**న్యూఢిల్లీ-నవభూమి:** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ఇవాళ జాయింట్ కమిటీ మీటింగ నిర్వహించింది. అయితే ఆ సమావేశం నుంచి అనేక మంది విపక్ష నేతలు వాకౌట్ చేశారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు సమర్పించిన ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఎంపీలు ఆ సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఢిల్లీ ప్రభుత్వ అనుమతి లేకుండానే.. ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ మీటింగ్‌లో ప్రజెంటేషన్ ఇచ్చినట్లు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, డీఎంకే ఎంపీ మొహమ్మద్ అబ్దుల్లా, కాంగ్రెస్ ఎంపీ నసీర్ హుస్సేన్, మొహమ్మద్ జావెద్.. మీటింగ్ నుంచి వాకౌట్ చేశారు. ముఖ్యమంత్రి అనుమతి లేకుండానే వక్ఫ్ బోర్డు రిపోర్టును మార్చేశారని ఎంసీడీ కమీషనర్, ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ అశ్విని కుమార్‌పై విపక్షాలు ఆరోపణలు చేశాయి.

## సీజేఐ ఇంట్లో ప్రధాని మోదీ గణేశ్ పూజ.. జస్టిస్ డీవై చంద్రచూడ్ ఏమన్నారంటే



**న్యూఢిల్లీ-నవభూమి:** గణేశ్ ఉత్సవాల సమయంలో.. ప్రధాని మోదీ.. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇంట్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ పూజపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. ఈ నేపథ్యంలో సీజే చంద్రచూడ్ రియాక్ట్ పరోక్షంగా అయ్యారు. లోక్‌సత్తా వార్షిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. అలాంటి సమావేశాల్లో న్యాయపరమైన అంశాలను చర్చించమన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించడం సాధారణ ప్రక్రియ అని పేర్కొన్నారు. జుడిషియర్, ఎగ్జిక్యూటివ్ అధికారుల మధ్య జరిగే సమావేశాల్లో న్యాయపరమైన అంశాలను సంభాషించబోమని, కానీ పరిపాలనా, సామాజిక అవసరాల కోసం ఆ మీటింగ్‌లు నిర్వహించనున్నట్లు సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. ఆ భేటీల ద్వారా తామేమీ డీల్స్ చేయబోమన్నారు. జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్ అధికారుల మధ్య సమావేశం జరిగితే, ఆ సమయంలో ఏదో ఒప్పందం జరిగినట్లు భావిస్తారని, కానీ అలాంటిదీ ఏమీ ఉండదన్నారు. ప్రభుత్వానికి చెందిన రెండు శాఖల మధ్య సంప్రదింపుల్లో భాగమే ఆ భేటీ అని సీజే తెలిపారు. న్యాయవ్యవస్థకు రాష్ట్రాలే బడ్జెట్‌ను కేటాయిస్తాయని, అయితే ఆ బడ్జెట్‌ను జడ్జీల కోసం కేటాయించరని, కొత్త కోర్టు బిల్డింగ్‌లు, న్యాయమూర్తులకు నివాసాలు కావాలని, దాని కోసం సీఎంలతో చీఫ్ జస్టిస్‌లు కలుస్తారని సీజే చంద్రచూడ్ తెలిపారు.

# భారత్‌లో డిజిటల్ అరెస్టులు



"క్షణం ఆగండి.. ఆలోచించండి.. ఆ తర్వాతే స్పందించండి.." అనేదాన్ని మంత్రంగ పాటిస్తే ప్రజలు ఆన్ లైన్ స్కాముల నుంచి బయటపడవచ్చని "మన్ కీ బాత్" కార్యక్రమంలో సైబర్ నేరాల తీవ్రతను గురించి ప్రధాన మంత్రి మోడీ స్పందించారు. ఏకంగా ప్రధానే స్పందించడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ చర్చ తీవ్రంగా నడుస్తుంది. "డిజిటల్ అరెస్టు"ల పేరిట ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోడీ ఆదివారం "మన్ కీ బాత్" లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దీంతో... ఇటీవల వీటికి సంబంధించి కేంద్ర హోంశాఖ వెల్లడించిన కీలక సమాచారం హాట్ టాపిక్ గా మారింది. ప్రపంచంలోనే కీలక పరిణామం ఇందులో భాగంగా... భారత్ లో ఈ తరహా మోసాలు ప్రధానంగా... మూడు విషయాలపై, మూడు దేశాల నుంచి జరుగుందని గుర్తించినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... ట్రేడింగ్, రొమాన్స్, ఇన్వెస్ట్ మెంట్ అనే మూడు విషయాల్లో మోసాలు జరుగుతుండగా.. మూడు దేశాలే కేంద్రంగా ఈ స్కామ్స్ జరుగుతున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా... పొరుగున ఉన్న మయన్మార్ తో పాటు కంబోడియా, లావోస్ కేంద్రంగా ఈ ఆన్ లైన్ మోసాల ముఠాలు చెలరేగిపోతున్నాయని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మూడు దేశాల నుంచే దాదాపుగా 46 శాతం మోసాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకూ సుమారు రూ.1,776 కోట్లు బాధితుల నుంచి దోచుకున్నారని చెబుతున్నారు! ఇందులో గరిష్టంగా ట్రేడింగ్ స్కాముల్లో రూ.1,420 కోట్లు, ఇన్వెస్ట్ మెంట్ స్కాముల్లో రూ.222.58 కోట్లు, డిజిటల్ అరెస్టుల్లో రూ.120 కోట్లు, రొమాన్స్ /డేటింగ్ పేరున రూ.13.23 కోట్ల మోసాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి! ఇదే సమయంలో 2021లో ఈ ఆన్ లైన్ మోసాలపై అందిన ఫిర్యాదుల సంఖ్య 4.52 లక్షలుగా ఉండగా.. 2022లో వీటి సంఖ్య 9.66 లక్షలు, 2023లో 15.56 లక్షలుగా ఉంది. ఇక ఈ ఏడాది మొదటి నాలుగు నెలలు (జనవరి - ఏప్రిల్) లోనే మొత్తం 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు!

# తాజ్ హోటల్‌కు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ-నవభూమి:** విమానాలకు బాంబు బెదిరింపు లతో ఇప్పటికే ఆందోళన నెలకొనగా, తాజాగా హోటళ్లకు కూడా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతున్నది. ఆదివారం తిరుపతి, రాజ్‌కోట్, కోల్‌కతా, లక్నోలోని ప్రముఖ హోటళ్లకు ఈ-మెయిల్ల ద్వారా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా లక్నో లోని ఓ ఫైవ్ స్టార్ హోటల్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. హజ్రత్‌గంజ్ ప్రాంతం లో ఉన్న తాజ్ హోటల్ కు సోమవారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు హోటల్ ఆవరణలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. అప్రమత్తమైన హోటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసు అధికారులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలూ లభించలేదని తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కోల్‌కతాలోని 10 ప్రముఖ హోటళ్లకు, రాజ్‌కోట్‌లో 10 హోటళ్లకు, లక్నోలో 10 ప్రధాన హోటళ్లకు ఆదివారం ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఉన్న మూడు హోటళ్లకు శుక్ర, శనివారాల్లో నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. హోటళ్లకే కాదు దాదాపు 50 విమానాలకు ఆదివారం బాంబు బెదిరింపులు వచ్చాయి. గడచిన 14 రోజుల్లో 350కిపైగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in



## తొక్కిసలాటకు ముందు జరిగిందిదే.. సీసీటీవీ ఫుటేజీ వెల్లడి




**ముంబై-నవభూమి:** బాంద్రా టెర్మినస్ రైల్వే స్టేషన్‌లో ఆదివారంనాడు జరిగిన తొక్కిసలాటలో పది మందికి పైగా గాయపడటం తీవ్ర సంచలనం సృష్టించింది. రైల్వే శాఖ మౌలిక వసతుల కల్పన, భద్రతా ఏర్పాట్ల పైన ఆందోళనలు, విమర్శలు వెల్లువత్తాయి. తొక్కసలాటకు ముందు ప్లాట్‌ఫాంపై ఏమి జరిగిందో తెలిపే సీసీటీవీ ఫుటేజ్ తాజాగా వెలుగుచూసింది. అన్‌రిజర్వ్‌డ్ ట్రైను ప్లాట్‌ఫాం నుంచి కదలడానికి కొద్ది ముందు ప్రయాణికులు ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పోటీపడటం, ఒకరినొకరు నెట్టుకోవడంతో తీవ్ర గందరగోళ పరిస్థితి తలెత్తింది.రైల్వే యార్డ్ నుంచి తెల్లవారుజామున 2.44 గంటలకు 22 బోగీల అన్‌రిజర్వ్‌డ్ బాంద్రా-గోరఖ్‌పూర్ అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రాగానే ఒక్కసారిగా ప్రయాణికులు రైలుఎక్కేందుకు పోటీపడ్డారు. దీంతో ఒక్కసారిగా గందరగోళం తలెత్తింది. పండుగ సీజన్లలో ప్రయాణికుల రద్దీ సహజంగానే ఉంటుంది. సీసీటీవీ కెమెరా సెక్యూరిటీ ఫుటేజ్ ప్రకారం, బాంద్రా టెర్మినస్ ఫ్లాట్‌ఫాం నెంబర్ 1 నార్త్ ఎండ్ వద్ద రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ తీవ్ర తోపులాటలో పలువురు ప్రయాణికులు పట్టు తప్పి కిందకు జారారు. రైలు ఇంకా పూర్తిగా ఆగకుండానే ప్రయాణికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో పలువురు గుంపులోనే చిక్కుకుపోయారు.



# మణిపూర్ పాపాల భైరవులు

గత పక్షం రోజులుగా వార్తా జగత్తులో రెండు అంశాలకు ఎనలేని ప్రాధాన్యం లభిస్తోంది. ఒకటి ప్రపంచ కప్ క్రికెట్‌బీ రెండు హమాస్ భీకర దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయిల్ పాల్పడుతున్న అమానుషాలు. మొదటిదానికి ఆనందపడుతూ రెండో దానికి బాధపడుతూ కొనసాగుతున్న విషాదం నొకదాన్ని మనం మరచిపోయాము. మణిపూర్‌లో ఆరు నెలల క్రితం ప్రారంభమైన జాతుల ఘర్షణ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అక్కడ జాతుల సంక్షోభం ప్రజ్వరిల్లిన కొద్ది వారాల అనంతరం ఇదే కాలమ్‌లో నేను దాని గురించి రాశాను. ఆ ఈశాన్య భారత రాష్ట్రంలో పరిస్థితి తీవ్రతను మనం గుర్తించాలని నేను వ్యాఖ్యానించాను. నా వ్యాఖ్యపై ఒక పరిశీలకుడు ఇలా ప్రతిస్పందించాడు: 'బీజేపీతో సమస్యేమిటంటే మణిపూర్‌ను ఒక జాతీయ సంక్షోభంగా అది పరిగణించడం లేదుబీ ఫ్రాన్స్‌లో నిరసనలను ఒక జాతీయ సంక్షోభంగా వారు విశ్వసిస్తున్నారుబీ పాకిస్థానీ మహిళ ఒకరు ఒక భారతీయుడిని వివాహం చేసుకోవడాన్ని ఒక జాతీయ సంక్షోభంగా భావిస్తున్నారుబీ బీజేపీ నాయకులు ఎవరూ సందర్శించని ఒక కుగ్రామంలో ముస్లిం యువకుడు ఒకరు ఒక హిందూ యువతిని పెళ్లి చేసుకోవడాన్ని జాతీయ సంక్షోభంగా కలవరపడుతున్నారు. ఒప్పెన్ హైమర్ సినిమా ఒక జాతీయ ఉపద్రవమని ఆందోళన చెందుతున్నారు'.ఇప్పుడు ఏడవ నెలలోకి ప్రవేశించిన మణిపూర్ సంక్షోభంపై మన దృష్టిని మళ్లీ కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఒక చరిత్రకారుడుగా నేను తొలుత మణిపూర్‌పై శ్రద్ధచూపాను. 1949లో ఆ రాష్ట్రం భారత్‌లో ఎలా విలీనమయిందీ, ఆ తరువాత దాని పురోగతి గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. కొన్ని సంవత్సరాల క్రితం మణిపూర్‌ను స్వయంగా సందర్శించిన అనంతరం ఆ రాష్ట్రంపై నా శ్రద్ధాసక్తులు మరింత మిక్కుటమయ్యాయి. మణిపూర్ ప్రాకృతిక శోభలు, మణిపురీల సంగీత, నాట్య సంప్రదాయాలు, మణిపురి మహిళల స్వతంత్ర వ్యక్తిత్వాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ఆ రాష్ట్రంలోని మూడు ప్రధాన జాతులు అయిన మైటీలు, నాగాలు, కుకీల మధ్య పరస్పర సంబంధాలలోని వాస్తవాలు కూడా నా దృష్టికి వచ్చాయి. ఒక చరిత్రకారుడుగా, ఒక పర్యాటకుడుగా మైటీలు, కుకీల మధ్య ఉద్రిక్తతలు నాకు స్పష్టంగా కనిపించాయి. అయితే ఇప్పుడు ఆ ఉభయ తెగల మధ్య ఎడతెగకుండా సాగుతున్న ఘర్షణల స్థాయి, తీవ్రత మున్నెన్నడూ లేనివి. ఈ కలహాలు అనూహ్యమైనవి కూడా.ఈ ఏడాది మే మాసానికి పూర్వం కుకీలు, మైటీల మధ్య సంపూర్ణ సామరస్య సంబంధాలు ఉన్నాయని, ఇరు వర్గాలు శాంతియుత సహజీనం చేస్తున్నాయని చెప్పగలిగే పరిస్థితులు కచ్చితంగా లేవు. కుకీలు మతపరంగా క్రైస్తవులు కాగా మైటీలలో అత్యధికులు హిందువులు. కుకీలు ఎక్కువగా కొండ ప్రాంతాలలో నివశిస్తుండగా ఇంఫాల్ లోయలో మైటీలే అత్యధికంగా ఉన్నారు. మైటీ రాజకీయవేత్తలు తమ పట్ల పోషకుల వైఖరితో వ్యవహరించడాన్ని కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కుకీలకు ఎస్‌టీలుగా గుర్తింపు ఉన్నందువల్ల ప్రభుత్వోద్యోగాలలో అత్యధిక శాతాన్ని వారు కైవసం చేసుకుంటున్నారనే ఫిర్యాదును మైటీలు ఎప్పటినుంచో చేస్తున్నారు. జాతుల మధ్య, మతాల మధ్య ఘర్షణలు మనకు కొత్త ఏమీ కాదు. నిజానికి అవి మన స్వతంత్ర భారతదేశ చరిత్రలో నిత్య పరిణామాలుగా ఉంటున్నాయి. అయినప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న మైటీ కుకీల ఘర్షణలు ఇంతకు ముందెన్నడూ మనం కన్నవీ విన్నవీ కావు అనడంలో సందేహం లేదు. ఇరువర్గాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగతెంపులయిపోయాయి. ఈ ఘర్షణల్లో కుకీలు కొంతమేరకు తీవ్ర ప్రతికూల పరిస్థితుల నెదుర్కొంటున్నారని స్వతంత్ర పరిశీలకులు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర అధికార పగ్గాలు చాలవరకు మైటీల చేతుల్లో ఉండడమే ఈ పరిస్థితికి కారణమని మరి చెప్పనవసరం లేదు.మే 2023కు పూర్వం మైటీలు, కుకీల మధ్య కొంత అపనమ్మకం ఉండేదిబీ దరిమిలా ఇరు వర్గాల మధ్య సంబంధాలు పూర్తిగా విషమించాయి. ఒకప్పుడు మైటీలు, కుకీల మధ్య పరస్పర సుహృద్భావం వర్ధిల్లేది. ఆ మంచి రోజుల్లో కుకీలు ఇంఫాల్ లోయలో నివశిస్తూ తమ బతుకులను శోభితం చేసుకునేవారుబీ మైటీలు పర్వత ప్రాంతాలలో పరిశ్రమిస్తుండేవారు. ఇప్పుడు ఉభయ తెగలు ఎడముఖం పెడ ముఖం అయిపోయాయి. కుకీలు లోయ ప్రాంతాల నుంచి వెళ్లిపోతున్నారుబీ మైటీలు కొండల నుంచి వెనక్కి వచ్చేస్తున్నారు. మణిపురి బతుకులు ఛిద్రమైపోయాయి. ఈ విషాదానికి (చాలా తక్కువ మాట!) ప్రధాన బాధ్యత ముగ్గురు వ్యక్తులది. మొదటి వ్యక్తి మణిపూర్ ముఖ్యమంత్రి. సమ దృక్పథంతో పాలించవలసిన ఈ పెద్ద మనిషి మైటీల పక్షపాతి. తన సొంత వర్గం పట్ల ఆయనకు వల్లమాలిన అభిమానం. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నాయకత్వంలోని మణిపూర్ ప్రభుత్వ భావజాల పాక్షికత్వానికి సరిసమానమైనది ఆ సర్కార్ పాలనా అసమర్థత.మణిపూర్‌లో కొనసాగుతోన్న బీభత్సానికి రెండో బాధ్యుడు కేంద్ర హోం మంత్రి. హింసాకాండ ఉధృతమైన వేళ ఈ అమాత్య మహాశయుడు మణిపూర్‌కు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. అరాచకాలను అరికట్టేందుకు ఆయన చేసిన దేమిటి? స్వల్పం, చాలా చాలా స్వల్పం. తన సమయాన్ని, శక్తియుక్తులను పూర్తిగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ఓటర్ల మధ్య చీలికలు సృష్టించి, విపక్షాలను చిత్తుచేయడంపైనే కేంద్రీకరించారు.సరే, మూడో బాధ్యుడు ప్రధానమంత్రి. ఈ మహా పెద్ద మనిషి మణిపూర్‌ను ఇంతవరకు సందర్శించనే లేదు! సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఏం చేయకుండా ఉండాలో అది చేసేందుకు ముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రికి పూర్తి స్వేచ్ఛనిస్తున్నారు. మణిపురీలు మన సహోదర భారతీయులు కాదూ? మరి, కనీవినీ ఎరుగని సంక్షోభంలో మైటీలు, కుకీలు కొట్టుమిట్టాడుతున్నవేళ వారి పట్ల ప్రధానమంత్రికి ఎందుకీ ఉదాసీనత భారత ప్రధానమంత్రికి ఇది తగునా? నరేంద్ర మోదీ తక్షణమే మణిపూర్ వెళ్లాలి. ఇంఫాల్ లోయను, కొండ ప్రాంతాలను సందర్శించాలి. ఆయన అలా చేస్తే ప్రధానమంత్రి తమ శ్రేయస్సు పట్ల శ్రద్ధ చూపుతున్నారనే భరోసా మణిపురీలకు కలుగుతుంది. ప్రధానమంత్రి చొరవ, మైటీల, కుకీల నాయకుల మధ్య చర్చలకు ఆస్కారం కల్పిస్తుంది. సంభావ్య సామాజిక సామరస్య సాధనకు అది మొదటి అడుగు అవుతుంది.మైటీల ప్రయోజనాల పరిరక్షణకే ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఎందుకు ప్రాధాన్యమిస్తున్నారు? తన పదవిని కాపాడుకోవడమే, బహుశా, ఆయన లక్ష్యమై ఉంటుంది. అయితే అమిత్ షా, నరేంద్ర మోదీలు మణిపురీల శ్రేయస్సును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? తమ నైతిక బాధ్యతను అనైతికంగా విస్మరించడమెందుకని? ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు ఉద్వాసన చెప్పడం%-%సంక్షోభ పరిష్కారానికి విధిగా చేపట్టవలసిన మొదటి చర్య%-%పై తాత్సారం చేయడం తమ రాజకీయ దౌర్బల్యాన్ని అంగీకరించడమే కాదూ? కుకీల ప్రయోజనాలను కాపాడడంపై శీత కన్ను వేయడం ద్వారా 2024 సార్వత్రిక ఎన్నికలలో హిందూ ఓటును మరింత సంఘటితం చేసుకోవడానికేనా? లేక పాలనాపరమైన అసమర్థతా అది మోదీ, షాలకు సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ ఆదర్శప్రాయుడు.

# ఉపాధ్యాయులకు సుదీర్ఘ సెలవులు ఎందుకు అవసరం:డేటా ఆధారిత విశ్లేషణ



ఉపాధ్యాయులకు సుదీర్ఘ సెలవులు ఇవ్వడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించడం చాలా మంది వ్యక్తులకు సహేతుకంగా అనిపించవచ్చు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం కేవలం కొన్ని వారాల సెలవులను అందించే ఇతర రంగాలతో పోల్చినప్పుడు కొందరికి ఇది అసమానంగా అనిపించవచ్చు.ఏదేమైనా, బోధనా వృత్తి అంతర్గతంగా ప్రత్యేకమైనది సవాళ్లతో నిండి ఉంది. ఇది అధిక శక్తి, సృజనాత్మకత, సహనం అవసరమయ్యే వృత్తి. ఈ కారణాల వలన సుదీర్ఘ విరామాలు అవసరమవుతాయి.ఈ కథనం ఉపాధ్యాయులకు సుదీర్ఘ సెలవుల ప్రాముఖ్యతను స్పష్టం చేయడానికి డేటాను విశ్లేషిస్తుంది. అంతేకాకుండా, వీటి ఆవశ్యకతపై మానసిక కోణాన్ని పరిగణలోకి తీసుకొని పరిశీలించి, ఈ విరామాల అవసరాన్ని సమర్థిస్తూ, విమర్శలు చేసే వారికీ వివరణను ఇచ్చే ప్రయత్నం చేస్తుంది.

**1.బోధనలో మానసిక అలసట మరియు ఒత్తిడి:**

ఉపాధ్యా వృత్తి (టీచింగ్ ) అనేది చాలా ఒత్తిడితో కూడిన వృత్తులలో ఒకటి. "అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్" 2017లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, 61% మంది ఉపాధ్యాయులు తమ ఉద్యోగం ఎప్పుడూ లేదా తరచుగా ఒత్తిడితో కూడుకున్నదని భావిస్తారు, సాధారణ వర్క్‌ఫోర్స్‌లో కేవలం 30% మంది మాత్రమే అలాగే భావిస్తారని సూచించింది. మానసిక శాస్త్రజ్ఞులు ఈ అధిక స్థాయి ఒత్తిడి ఉపాధ్యాయుని బర్న్‌అవుట్‌కు దారితీస్తుందని గమనించారుఅంటే భావోద్వేగ, మానసిక మరియు శారీరక అలసట. అందుకే 44% కొత్త ఉపాధ్యాయులు తమ మొదటి ఐదేళ్లలోనే వృత్తిని వదిలేస్తారు (నేషనల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్).

**మనస్తత్వవేత్తల భావన:**

మానసిక ఆరోగ్యానికి దీర్ఘకాలిక హానిని నివారించేందుకు భావోద్వేగ అలసటను ముందుగానే పరిష్కరించాల్సిన అవసరాన్ని మనస్తత్వవేత్తలు నొక్కి చెప్పారు. డాక్టర్ క్రిస్టినా మస్లాచ్, అలసటపై ప్రముఖ నిపుణురాలు అనవసరమైన భావోద్వేగ శ్రమ కారణంగా బోధన ఈ సమస్యకు ముఖ్యంగా హాని కలిగిస్తుందని పేర్కొంది.

ఆమె అభిప్రాయం ప్రకారం "ఉపాధ్యాయుల భావోద్వేగ నిబద్ధత మరియు ఉద్యోగ అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే, వారు కోలుకోవడానికి సరైన విరామం తీసుకోవడం అత్యంత కీలకమైనది. తగినంత విశ్రాంతి సమయం లేకుండా, అలసట దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళన, మరియు నిరాశకు దారితీస్తుంది."

ఇతర వృత్తులు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటాయని, మరియు వారికి సుదీర్ఘ సెలవులను పొందడం సాధ్యపడకపోవచ్చని కొందరు విమర్శకులు వాదించారు. ఇది సముచితమైన అంశమే అయినప్పటికీ, బోధన అనేక ఇతర కెరీర్‌లు పంచుకోని మేధో, భావోద్వేగ మరియు శారీరక సవాళ్ల యొక్క ప్రత్యేకమైన కలయికను కలిగి ఉందని మనస్తత్వవేత్తలు నొక్కి చెప్పారు. బోధనలో నిరంతర శక్తి, స్థిరమైన భావోద్వేగ నిబద్ధత అవసరమైనందున, మానసిక ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి తరచూ విరామాలు ఉండటం ఎంతో కీలకం.


**2. మానసిక తీవ్రత - విశ్రాంతి ప్రాముఖ్యత:**

టీచింగ్ అనేది ప్రతి సమయంలో నిర్ణయాలు తీసుకోవడం, సమస్యలను పరిష్కరించడం భావోద్వేగాలను సమర్థవంతంగా నిర్వహించడం వీటితో కూడుకొని ఉంటుంది.. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన పరిశోధనల ప్రకారం, ఉపాధ్యాయులు నిరంతరం మానసిక ఒత్తిడికి లోనైతే, వారు నిజంగా అలసిపోతారని రీఛార్జ్ కావడానికి కొంత సమయం అవసరమని సూచిస్తోంది. బ్రిటీష్ జర్నల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సైకాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, ఎక్కువ విరామం తీసుకున్న ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలకు తిరిగి వచ్చినప్పుడు మెరుగైన మానసిక పనితీరును, జ్ఞాన సామర్థ్యాలను కలిగి ఉంటారని తేలింది.

**మనస్తత్వవేత్తల దృక్పథం:**

మెదడు ఎప్పుడూ చురుకుగా ఉండే టీచింగ్ వంటి ఉద్యోగాల్లో ఎక్కువగా ఆలోచించడం వల్ల మానసికంగా అలసిపోవడం సాధారణమే అని ఆక్యుపేషనల్ హెల్త్ సైకాలజీలో ప్రత్యేకత కలిగిన మహిళా మనస్తత్వవేత్త డాక్టర్ సబీన్ సోన్నెంటాగ్ తెలిపారు. ఆమె అభిప్రాయం ప్రకారం "ఉపాధ్యాయులకు విశ్రాంతి తీసుకోవడానికి సరిపడా సమయం అవసరం, అందువల్ల వారి మానసిక సామర్థ్యాలు కోలుకుంటాయి. లేకపోతే, వారి పనితీరు తగ్గుతుంది. సుదీర్ఘ విరామాలు ఉపాధ్యాయులకు తిరిగి చైతన్యాన్ని పొందడంలో సహాయపడతాయి, దీంతో వారు తరగతి గదికి కొత్త శక్తితో ఏకాగ్రతతో తిరిగి రావడానికి అవకాశం ఉంది.'

కొంతమంది విమర్శకులు వైద్యులు లేదా ఇంజనీర్లు వంటి వృత్తులు కూడా సుదీర్ఘ సెలవులు లేకుండా అధిక ఒత్తిడిని అనుభవిస్తున్నాయని వాదించినప్పటికీ, బోధనలో అంతర్లీనంగా ఉన్న భావోద్వేగ శ్రమ మానసిక సమస్యలు, విద్యార్థుల ప్రవర్తనలు మరియు విద్యాపరమైన సవాళ్లను నిర్వహించడం, పరిష్కరించడం అదనపు ఒత్తిడిని తీసుకువస్తుంది.మానసిక నిపుణులు ఈ ఒత్తిడికి మరింత గణనీయమైన



కోలుకునే సమయం అవసరమని చెబుతున్నారు.

**3. ఉపాధ్యాయ వృత్తిలో శారీరక శ్రమ:**

ఉపాధ్యాయ వృత్తి అనేది శారీరకంగా శ్రమతో కూడుకున్న పని. " బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్" నివేదించిన ప్రకారం, ఉపాధ్యాయులు సాధారణంగా రోజుకు ఏడు గంటల కంటే ఎక్కువ సమయం నిలబడి ఉంటారు, పాఠ్య ప్రణాళిక, గ్రేడింగ్ వంటి పనులను పరిగణనలోకి తీసుకుంటే వారానికి యాభై-మూడు గంటల కంటే ఎక్కువ సమయం పనిచేస్తారు. కాలక్రమేణా, ఇది అలసట, కీళ్ల నొప్పులు మరియు అనేక ఇతర శారీరక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

**మనస్తత్వవేత్తల దృక్కోణం:** జాబ్ స్ట్రెయిన్ గురించి అధ్యయనం చేసే మనస్తత్వవేత్త అయిన డాక్టర్ రాబర్ట్ కరాసెక్ ప్రకారం, ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగాలలో ఒకటి. ఉపాధ్యాయులు చాలా శారీరక మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని, అయితే వారు సెలవులు తీసుకుంటే తప్ప విశ్రాంతి తీసుకోవడానికి వారికి తగినంత సమయం ఉండదని అతను వివరించాడు. ఉపాధ్యాయులు వారి శారీరక మానసిక బలాన్ని తిరిగి పొందడానికి ఈ సుదీర్ఘ విరామాలు చాలా ముఖ్యమైనవి అని మనస్తత్వవేత్తలు నమ్ముతారు, ఇది వారి మొత్తం ఆరోగ్యానికి అవసరం. ఇతర వృత్తులు కూడా శారీరక సవాళ్లను ఎదుర్కొంటాయని సుదీర్ఘ సెలవులను ఆస్వాదించరని కొందరు విమర్శకులు వాదించారు. అయినప్పటికీ, ఉపాధ్యాయ వృత్తి ప్రత్యేకమైనది ఎందుకంటే ఇది రోజంతా భావోద్వేగ మానసిక దృష్టితో శారీరక శ్రమను మిళితం చేస్తుంది. అందుకే ఉపాధ్యాయులు తమ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవడానికి ఎక్కువ కాలం సెలవులు తీసుకోవాలి.

**4. వివిధ దేశాల్లోని ఉపాధ్యాయులకు ఎన్ని రోజులు సెలవులు ఇస్తారో పరిశీలిద్దాం:**

**ఫిన్‌లాండ్:** ఉపాధ్యాయులు 12 వారాలు (84 రోజులు) వేతనంతో కూడిన సెలవును పొందుతారు ఫిన్‌లాండ్‌లో అత్యల్ప ఉపాధ్యాయుల బర్న్‌అవుట్ రేట్లు ఉన్నాయి.

యునైటెడ్ స్టేట్స్: ఉపాధ్యాయులు సాధారణంగా 10-12 వారాలు (70-90 రోజులు) శీతాకాలం **Spring season** విరామాలతో పాటు వేసవి సెలవులను పొందుతారు.

దక్షిణ కొరియా: ఉపాధ్యాయులు 28-35 రోజులు మాత్రమే పొందుతారు, దేశం ఉపాధ్యాయుల బర్న్‌అవుట్‌తో ముఖ్యమైన సమస్యలను ఎదుర్కొంటుంది.

**ఫ్రాన్స్:** ఉపాధ్యాయులు ఏటా 16 వారాలు (80 రోజులు) సెలవులను పొందుతారు. విమర్శకులు దక్షిణ కొరియా యొక్క నమూనా ద్వారా వివరించబడినట్లుగా,తక్కువ సెలవులు సరిపోతాయని వాదించవచ్చు. అయినప్పటికీ, ఉపాధ్యాయులకు ఎక్కువ కాలం సెలవులు ఇచ్చే ఫిన్లాండ్ మరియు ఫ్రాన్స్ వంటి దేశాలు మెరుగైన విద్యార్థుల పనితీరుని సాధిస్తున్నాయి. ఈ పరిశీలన బోధన వంటి అధిక-ఒత్తిడి వృత్తులలో సామర్థ్యం ప్రభావాన్ని పెంపొందించడానికి విశ్రాంతి అవసరమనే మానసిక సూత్రానికి మద్దతు ఇస్తుంది.

**5. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థి ఫలితాలు:**

మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందిసారు. "నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్" చేసిన ఒక అధ్యయనంలో, అధిక ఒత్తిడికి గురైన ఉపాధ్యాయులు ఉన్న తరగతి గదుల్లోని విద్యార్థులు తక్కువ ఒత్తిడి ఉన్న ఉపాధ్యాయులతో పోలిస్తే 11% పరీక్షలలో అధ్వాన్నంగా ఉన్నారు. తగినంత సమయం ఉన్న ఉపాధ్యాయులు తరగతిని బాగా నిర్వహించడానికి, విద్యార్థులను నిమగ్నం చేయడానికి అధిక నాణ్యతతో బోధన అందించడానికి మెరుగైన సన్నద్ధత కలిగి ఉంటారు.

**మానసిక దూరం కలిగి ఉండడం అవసరం:**


పూర్తిగా కోలుకోవడానికి పని నుంచి విరామం తీసుకోవడం చాలా ముఖ్యం అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. "ది జర్నల్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ సైకాలజీ" లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, మానసిక మరియు శారీరకంగా తమ ఉద్యోగాల నుండి విరామం తీసుకునే ఉద్యోగులు ఎక్కువ ఉద్యోగ సంతృప్తి మెరుగైన మానసిక ఆరోగ్యం అనుభవిస్తారు. ఆరోగ్యంగా ఉండాలంటే మానసికంగా విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం అని డాక్టర్ సబీన్ సోన్నెంటాగ్ నొక్కిచెప్పారు. ఉపాధ్యాయులు భావోద్వేగంగా కష్టంగా పనిచేయడం వల్ల, వారు సుదీర్ఘ సెలవులు తీసుకోవడం చాలా ముఖ్యం అని ఆమె పేర్కొంది. విశ్రాంతి తీసుకోవడానికి వారికి తగినంత సమయం లభించకపోతే, వారు ఎల్లప్పుడూ మానసికంగా ఒత్తిడిలో ఉంటారు. తక్కువ విరామాలు సరిపోతాయని కొందరు విమర్శకులు వాదించవచ్చు. అయితే, వారి వృత్తితో సంబంధం కలిగిన ముఖ్యమైన మానసిక ఒత్తిళ్లను పరిగణనలోకి తీసుకుంటే, అధ్యాపకులకు అవసరమైన సమగ్ర మానసిక మరియు భావోద్వేగ పునరుద్ధరణ ఇలాంటి చిన్న విరామాలు అందించలేవని మనస్తత్వవేత్తలు స్పష్టంగా చెప్పారు.

**"పని-సరళమైన జీవనం:** ఒత్తిడి నిర్వహణలో కీలక అంశం": సుదీర్ఘ సెలవులు ఉపాధ్యాయులకు వారి వ్యక్తిగత జీవితాలపై దృష్టి సారించే అవకాశాన్ని అందిస్తాయి, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతకు దోహదం చేస్తాయి. "ఎడ్యుకేషన్ వీక్" ద్వారా జరిపిన సర్వేలో 78% మంది ఉపాధ్యాయులు తమ ఉద్యోగం తమ వ్యక్తిగత జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని నమ్ముతున్నారు. బర్న్‌అవుట్‌ను నివారించడానికి మరియు మానసిక ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి దీర్ఘ కాలిక సెలవులు అవసరం. మనస్తత్వవేత్త డాక్టర్ క్యారీ కూపర్ ప్రకారం, పని మరియు వ్యక్తిగత జీవితానికి మధ్య సమతుల్యత చాలా ముఖ్యం, ఇది దీర్ఘకాలిక మానసిక ఆరోగ్యం కోసం అవసరం. తరచుగా ప్రామాణిక పని గంటలను మించి పనిచేసే ఉపాధ్యాయులకు, వారి వ్యక్తిగత జీవితాలను పునరుద్ధరించేందుకు పొడిగించిన విరామాలు అవసరమని ఆయన అన్నారు. ఈ విరామాల్లో వ్యక్తిగత పనులు చేయడం ద్వారా ఉపాధ్యాయులు కొత్త శక్తి ఆసక్తితో తమ పనినిలో నిమగ్నం కాగలుగు తారు. ఫిన్లాండ్ ఫ్రాన్స్ వంటి దేశాలు ఉపాధ్యాయులకు ఎక్కువ సెలవులు ఇచ్చి, వారికి తమ స్థానాల్లో ఎక్కువ కాలం ఉండే అవకాశం కల్పిస్తాయి. ఫలితంగా విద్యార్థుల పనితీరు మెరుగుపడుతుంది. కొంతమంది ఉపాధ్యాయులు ఇతర నిపుణుల వలె ఏడాది పొడవునా పని చేయాలని కోరుకునే అవకాశం ఉన్నప్పటికీ, కోలుకోవడం కోసం సుదీర్ఘ విరామాల అవసరాన్ని గుర్తించడం విద్యార్థుల సాధనకు సమర్థవంతమైన సహాయం అందించడం చాలా అవసరంఉపాధ్యాయుల వృత్తి అనేది మానసిక, భావోద్వేగ, శారీరక శక్తిని అవసరమయ్యే కఠినమైన వృత్తి. దీర్ఘ సెలవులు ఉపాధ్యాయులకు కేవలం సౌకర్యం మాత్రమే కాదు, వారు సమర్థవంతంగా, సృజనాత్మకంగా, దయగల ఉపాధ్యాయులుగా ఉండేందుకు అవసరమైనవి. ఉపాధ్యాయులకు పునరుద్ధరణ, ఆలోచన, తమ ఉత్సాహాన్ని పునరుద్ధరించడానికి సమయం ఇచ్చి, సమాజం విద్యార్థుల భవిష్యత్తును శక్తి, అవగాహన, అంకితభావంతో తీర్చిదిద్దగల మంచి ఉపాధ్యాయులను పొందుతుంది.

**మొహమ్మద్ అక్బర్**
**సీనియర్ జర్నలిస్ట్**

# దీపావళికి స్వస్తిక్ గుర్తు వేయడం వెనుక స్టోరీ

**భక్తి**



హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే దీపావళి నాడు లక్ష్మీ పూజ ఎంతో ప్రత్యేకం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం, సంప్రదాయం ప్రకారం ఈ పండుగను జరుపుకుంటారు. ఆరోజు పూజ గదితో పాటు ఇంటిని కూడా పువ్వులు, దీపాలతో అందంగా అలంకరించుకోవడానికి ఇష్టపడుతుంటారు. గుమ్మానికి ఇరువైపులా స్వస్తిక్ ముద్ర వేసి శుభ్, లాభ్ అనే చిహ్నాలను పసుపు, గంధం, కుంకుమలతో గీస్తుంటారు. మరికొందరు అమ్మవారి పాద ముద్రలను వేస్తుంటారు. అయితే, ఈ ఆచారం వెనుక పెద్ద స్టోరీనే ఉంది.

దబ్బులు నిలవాలంటే..

ఈ గుర్తులు వేసి లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానం పలుకుతున్నట్టుగా భావిస్తారు. ఇళ్లలోనే కాకుండా, శుభకార్యాలు, వ్యాపార స్థలం, కార్యాలయాల్లో కూడా లక్ష్మీ పూజలో ఇదే విధంగా అలంకరణ చేస్తుంటారు. విఘ్నాలను తొలగించే వినాయకుడికి, ఐశ్వర్య ప్రాప్తిని, శుభాలను కలుగజేసే అమ్మవారికి ఈ చిహ్నాలు ప్రతిరూపాలు. స్వస్తిక్ గుర్తును అదృష్టాన్ని మోసుకొచ్చేదిగా భావిస్తారు. గణేషుడి కుమారులే శుభం, లాభంగా చెప్తారు. ఈ చిహ్నాలను ఇంటి ముందు ఉంచడం ద్వారా సిరి సంపదలు, విజయం, శ్రేయస్సు కలుగుతాయని చెప్తారు. ఇవి ఉన్న చోట సానుకూల వాతావరణం ఏర్పడుతుందని, డబ్బు స్థిరంగా ఉంటుందని అంటారు.

**ఈ తప్పులు చేయకండి..**

శుభ్, లాభ్ చిహ్నాలను వేయడం వల్ల అమ్మవారితో పాటు వినాయకుడి అనుగ్రహం కూడా కలుగుతుందనేది అనాదిగా వస్తున్న నమ్మకం. ఈ రెండు చిహ్నాలను ఎల్లప్పుడూ పక్కపక్కనే రాయాలి. ఒకే సైజులో ఉండేలా చూసుకోవాలి. వీటిని రాయడానికి ఉంగరం వేలు ఉపయోగించడం మంచిది.

స్వస్తిక్ గుర్తును కొందరు తెలియక అపసవ్య దిశలో గీస్తుంటారు. స్వస్తిక్ లోని నాలుగు కోణాలు మానవ ఉనికికి మూల స్తంభాలైన మోక్షం, కామం, అర్థం, ధర్మం అనే నాలుగు విషయాలను సూచిస్తాయని హిందువులు నమ్ముతారు. పూజ గది, క్యాష్ కౌంటర్, అకౌంట్ పుస్తకాలు, బీరువా, లాకర్లు వంటి చోట వీటిని శుభానికి గుర్తుగా రాయొచ్చు. ఒక పసుపు రంగు కాగితం మీద దానిమ్మ బెరడుతో తయారు చేసిన పెన్నుతో ఈ మూడు చిహ్నాలను రాసి డబ్బులను దాచుకునే చోట, లాకర్లలో ఈ పేపర్ ను ఉంచడం ద్వారా ధనాదాయం పెరుగుతుందని కొందరి విశ్వాసం. పసుపుతో చేసిన స్వస్తిక్ శుభాలను కలుగజేస్తుందని ప్రతీతి. లక్ష్మీ దేవి పాద ముద్రలను వేసేందుకు బియ్యం పిండిని గానీ, పారాణి రంగును గానీ ఉపయోగించాలి. పాదాలను ఎప్పుడు లోపలికి అడుగులు వేస్తున్న దిశలో వేయాలి. బయటకు వెళ్తున్నట్లుగా వేయడం వల్ల లక్ష్మిని బయటకు పంపుతున్న అర్థం వస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ మంగళవారం 29 । అక్టోబర్ । 2024

## బొప్పాయితో బోలెడు ఆరోగ్యం



అంత తియ్యగా కాకుండా ప్రత్యేకమైన రుచితో ఉండే బొప్పాయి పండుని ఇష్టపడనివారుండరు. ఉదయాన్నే పరగడుపున తినదగ్గ పండ్లలో బొప్పాయి ఒకటి. ఇది శరీరాన్ని డీటాక్స్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఏడాది పొడవునా దొరికే బొప్పాయి పండు అందించే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!ఉదయాన్నే ఒక కప్పు బొప్పాయి పండు ముక్కలు తింటే ఇందులోని ఫైబర్ వల్ల తొందరగా ఆకలి అనిపించదు. పొట్ట చుట్టూ పేరుకున్న క్రొవ్వు కరగడంతో పాటు అధిక బరువును నివారిస్తుంది. జీర్ణ క్రియను మెరుగుపరచి కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది.బొప్పాయిలో ఉండే కెరోటినాయిడ్స్, లైకోపీన్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ కణాలను అడ్డుకుంటాయి. అల్జీమర్స్, మధుమేహం, కాలేయ వ్యాధులు, థైరాయిడ్ సమస్యలను నివారిస్తాయి. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా చేస్తాయి. ఈ పండులోని బీటా కెరోటిన్ పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్‌ను నిరోధిస్తుంది.ఒక గ్లాస్ బొప్పాయి పండు జ్యూస్‌లో కొంచెం నిమ్మరసం కలిపి రోజుకి రెండు లేదా మూడు సార్లు తాగితే డెంగ్యూ జ్వరం, మలేరియాల నుంచి బయటపడవచ్చు. బొప్పాయి చెట్టు ఆకుల రసాన్ని పూటకి ఒక చెంచా చొప్పున తాగితే రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పెరుగుతుంది.బాగా పండిన బొప్పాయిలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలకు బలానిస్తుంది. ఇందులో లభించే సి విటమిన్ వల్ల దంతాలు, చిగుళ్ల సమస్యలుబీ బి విటమిన్ వల్ల నోటి పూత, పెదాల పగుళ్లుబీ ఎ విటమిన్ వల్ల కంటి జబ్బులు తొలగిపోతాయి.

# పచ్చదనానికి ప్రాణం

మట్టిలో వేసిన విత్తు మొలకెత్తి శాఖోపశాఖలుగా విస్తరించి మహావృక్షమవుతుంది. అదే విత్తుని యువత మెదళ్లలో నాటితే? పచ్చదనం...పర్యావరణం, సాధికారత అనే ఆలోచనల్ని విత్తనాలుగా చేసి పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు జయశ్రీనాయర్, సువర్ణ భట్. మహిళలకు ఉపాధి నైపుణ్యాలతో మొదలుపెట్టి పచ్చదనానికి ప్రాణం పోస్తున్న వారికీ ఆలోచన ఎందుకు వచ్చిందో వివరిస్తున్నారు జయశ్రీ...



నిన్ననే... హైదరాబాద్ కుషాయిగూడలోని ఎన్ఎస్ఐసీ (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్) ప్రాంగణంలో మా కార్యక్రమాన్ని నిర్వహించాం. మొక్కలతో.. చిన్నారులూ, యువతతో ఆ క్యాంపస్ మొత్తం పచ్చగా కళకళ్లాడిపోయింది. మాతోపాటూ అక్కడకు వచ్చిన పిల్లలంతా 'మొక్కలని కాపాడుకుంటే మన భవిష్యత్తుని కాపాడుకున్నట్టే' అంటూ మనస్ఫూర్తిగా నినాదాలు చేశారు. అంతటితో సరిపెట్టుకోలేదు.. కలబంద, తులసి వంటి ఆయుర్వేద మొక్కల్ని ఇష్టంగా నాటారు. పచ్చదనాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. మీరనుకోవచ్చు.. ఇలా ఎంతో మంది ర్యాలీలు చేస్తారు. ఆ తర్వాత చేతులు దులుపుకుంటారులే అని. కానీ మా ప్రయత్నం అలాంటిది కాదు. ఏడాదిగా కరవును ఎదుర్కొనే విధానాలపై నేను పరిశోధన చేస్తున్నా. అందులో భాగంగా పచ్చదనాన్ని ప్రోత్సహించేలా 'మృత్తిక' అనే కార్యక్రమాన్ని ప్రారంభించాను. మృత్తిక లక్ష్యం... కనీసం పదివేల మొక్కలు నాటాలని. మొట్టమొదటగా ఎన్ఎస్ఐసీ యాజమానాన్ని సంప్రదించాను. వాళ్లనే ఎందుకు అంటే... ఇక్కడ పచ్చదనానికి ప్రాధాన్యం ఎక్కువ. మొక్కల సంరక్షణ బాధ్యతని చిత్తశుద్ధితో చేస్తారు. అందుకే వారితో మాట్లాడి వెయ్యి మొక్కల్ని ఆ ఆవరణలో నాటాం. అయితే ఇదే మా మొదటి కార్యక్రమం కాదు.

**మహిళలకూ చేయూత....**

నాలుగేళ్ల క్రితమే సిన్సోల్ ఇండియా అనే సంస్థను ప్రారంభించాను. దానిలో భాగమే 'నిపుణ'. గ్రామీణ ప్రాంతాల మహిళలు ఉపాధి పొందేందుకు వీలుగా కుట్టు, సృజనాత్మక కళల్లో అంటే ఆభరణాల తయారీ, జ్యూట్‌బ్యాగుల తయారీలో వారికి శిక్షణ ఇస్తున్నాం. అలాగే ఉపాధి కోసం వారు పట్టణాలకు వలస రావాల్సిన అవసరం లేదు. వారున్న చోటే ఈ పనులన్నీ నేర్చుకోవచ్చు. మేం వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం. మొదట్లో ముడిసరుకు కూడా కొనుక్కోవడానికి ఆర్థికదన్ను లేని మహిళలకు కొన్ని నెలల పాటూ అవసరమైన పెట్టుబడిని కూడా అందించాను. ప్రస్తుతం వారంతా తాము తయారు చేసిన వస్తువులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్ముతున్నారు. ఈ మృత్తిక కార్యక్రమంలో మరో కీలక భాగస్వామి... సువర్ణ. 'వి ఎంపవర్ ట్రస్ట్' అనే సంస్థను నిర్వహిస్తోంది సువర్ణ.

ఈ సంస్థ కూడా మహిళలకు ఉపాధి మెలకువలు అందిస్తుంది. అలాగే 'సెకండ్ ఇన్నింగ్స్' పేరుతో పిల్లలు పుట్టిన తర్వాత కూడా మహిళలు పోటీ ప్రపంచంలో ముందుకు దూసుకుపోయేలా వారికి శిక్షణ ఇస్తోంది. పంచతంత్ర కన్సెల్టెన్సీ పేరుతో పర్యావరణానికి హాని చేయని నిర్మాణాలకు కావాల్సిన ప్లానింగ్ ఇస్తుంటుంది. ప్రస్తుతం చర్లపల్లిలో నిర్మిస్తున్న ఓపెన్ ఎయిర్ జైలు ఆవరణలో నిర్మిస్తున్న ఆయుర్వేద విలేజ్ ఆలోచనకు తనూ ఓ కారణమే. తనకీ మొక్కల పెంపకం పట్ల ఆసక్తి ఎక్కువ. ఆయుర్వేద మొక్కలంటే ప్రాణం. పర్యావరణం గురించి ఇద్దరికీ ఒకేరకం అభిప్రాయాలు ఉండటంతో 'మృత్తిక'లో భాగంగా ఈ మొక్కల పెంపకం ఉద్యమానికి శ్రీకారం చుట్టాం.




# బ్లౌజ్ మేనియా!



పండగ వచ్చిదంటే కొత్త ట్రెండ్స్ కోసం మహిళలందరూ ఎదురుచూస్తూ ఉంటారు. ఈ పండగకు రకరకాల బ్లౌజ్ డిజైన్లు మార్కెట్లోకి ప్రవేశించాయి. ఆ డిజైన్స్ ఏమిటో.. అవి ఎలాంటి చీరలపై ధరించటానికి పనికొస్తాయో చూద్దాం..

**మిర్రర్ వర్క్ బ్లౌజ్‌లు**

బ్లౌజ్‌లపై అద్దాలను కుట్టడం ఒకప్పటి ఫ్యాషన్. మళ్లీ అది ఒక ట్రెండ్‌గా మారింది. ఈ బ్లౌజ్‌లను చీరలపైనే కాకుండా లెహంగాలపై కూడా వేసుకోవచ్చు. ఈ బ్లౌజ్‌లు కుట్టించుకోవటానికి అనువైన బ్లైజ్ పీస్‌లు మార్కెట్లో అందుబాటులో లభిస్తున్నాయి.

**డోరీ బ్లౌజ్**

పార్టీలకు వెళ్లినప్పుడు– అందరిని ఆకర్షించటానికి వేసుకొనే బ్లౌజ్ ఇది. దీనిని ఏ చీర మీద ధరించినా బావుంటుంది.

**ఫుల్ స్లీవ్ బ్లౌజ్**

ఈ బ్లౌజ్ వేసుకుంటే హుందాతనం దానంతట అదే వచ్చేస్తుంది. వీటిని చీరలపైనే కాకుండా లెహంగాలపై కూడా ధరించవచ్చు. కొందరికి చేతులపై చిన్న చిన్న మచ్చలు ఉంటాయి. ఇలాంటి వారు ఈ బ్లౌజ్‌లను ధరిస్తే మచ్చలు బయటకు కనిపించవు. ''

**కటౌట్ బ్లౌజ్**

నైట్ పార్టీలకు ఎక్కువ మంది ఈ డిజైన్‌ను ఎంపిక చేసుకుంటారు. ఈ బ్లౌజ్ వేసుకుంటే శరీరాకృతి స్పష్టంగా కనిపిస్తుంది.'

**స్వీట్‌హార్ట్ బ్లౌజ్**

ప్రస్తుతం ట్రెండింగ్‌లో బ్లౌజ్ డిజైన్ ఇది. దీనిపై రకరకాల పూసలు వేసి కుట్టడం కూడా ఒక ఫ్యాషన్‌గా మారింది. ఇది వయస్సు పైబడిన వారికి కాకుండా అమ్మాయిలకు ఎక్కువగా నప్పుతుంది.

**స్పగాటీ స్ట్రాప్ బ్లౌజ్**

ఈ మధ్యకాలంలో చీరలను కూడా రకరకాల పద్ధతులు కడుతున్నారు. వీటికి కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను జోడిస్తున్నారు. ఇలాంటి చీరలకు ఈ స్పగాటీ స్ట్రాప్ బ్లౌజ్ నప్పుతుంది.

# కలలు కూలిపోయాయి.. స్థైర్యం నిలబెట్టింది!



ఉత్సాహం పరవళ్లు తొక్కడం అంటే ఏంటో మరియాను చూస్తే తెలుస్తుంది. పదిమందికీ సేవ చేయాలంటే వైద్యవిద్య చదవాలని చిన్నప్పుడే నిర్ణయించుకుంది తను. కలల సాకారం దిశగా అడుగులు వేస్తున్న ఆ అమ్మాయిని విధి చక్రాల కుర్చీకి పరిమితం చేసింది. మరియా బెదరలేదు... కష్టాలను ధిక్కరిస్తోంది... విధిని వెక్కిరిస్తోంది...

**కలలు కూలిపోయాయి.. స్థైర్యం నిలబెట్టింది!**

కొచ్చిలో ఓ మధ్యతరగతి కుటుంబం మరియా బిజు వాళ్లది. నాన్న పీటర్ వ్యాపారి. అమ్మ సునీ గృహిణి. పేదలకు అమ్మానాన్నలు చేసే సాయం చూశాక తనూ తోటివారికి తోడ్పడాలనుకుంది. ఇందుకు డాక్టర్ అవ్వడమే మంచి మార్గమని నిర్ణయించుకుంది. ఇంటర్ తర్వాత మెడిసిన్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి తొడుపుళా అఘర్ మెడికల్ కాలేజీలో చేరింది. ఎప్పుడూ చలాకీగా, ఉత్సాహంగా ఉండే మరియా కొద్ది రోజుల్లోనే 'చాలా చురుకైన అమ్మాయి'గా పేరు తెచ్చుకుంది. రోజులు ఇంతే హాయిగా సాగిపోయి ఉంటే బాగానే ఉండేది. కానీ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న ఆమె జీవితం అనుకోని మలుపు తిరిగింది. ఆ రోజు జూన్ 5, 2016. వర్షం వస్తోందని ఆరేసిన దుస్తులు తెచ్చుకోవడానికి బాల్కనీలోకి వెళ్లింది. అప్పటికే ఆ చోటంతా వర్షపు నీటితో నానిపోయి ఉంది. చీకట్లో అది గమనించలేకపోయింది. రెండో అంతస్తులో ఉన్న ఆ బాల్కనీ నుంచి జారి కింద పడిపోయింది. రక్తపు మడుగులో అచేతనంగా ఉన్న ఆమెని ఆసుపత్రికి తరలించారు. చేతులు, ముఖం, కాళ్లు ,, వెన్నెముకలకు ఫ్రాక్చర్లు అయ్యాయి. ఐసీయూ నుంచి బయటకు రావడానికే రెండు నెలలు పట్టింది. వెన్నెముక గాయం కారణంగా చక్రాల కుర్చీకే పరిమితమవ్వాలని తెలిసి కుప్ప కూలిపోయింది మరియా. 'నా నడుం కింద నుంచి శరీరం మొత్తం చచ్చుబడి పోయింది. పట్టుమని పదినిమిషాలు కూడా ఒక చోట ఉండటానికి ఇష్టపడని నేను ఇలా కదల్లేని స్థితికొస్తానని అనుకోలేదు. తల్చుకుంటే భరించలేని దుఃఖం ఆవరించేది. అమ్మానాన్న ధైర్యం చెప్పడంతో కోలుకోవడం మొదలుపెట్టా. వరసగా చాలా సర్జరీలు జరిగాయి. ఆసుపత్రి నుంచి బయటకు రావడానికి నాలుగు నెలలు పట్టింది. అప్పటి నా మానసిక స్థితి చూసి వెల్లూరు రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్చారు. తర్వాత పరిస్థితిలో కొద్దిగా మార్పు వచ్చింది. నా అంతట నేను బ్రష్ చేసుకోవడం, చెంచా పట్టుకొని తినడం వంటి పనులన్నీ నేర్చుకున్నా. ఆ సమయంలో అమ్మ, నా తోబుట్టువులు నీడలా నాతోనే ఉండేవారు. నాలో నిండిన నిరుత్సాహం అమ్మ వల్ల కొంచెం కొంచెంగా దూరమైంది. డాక్టరు కావాలనే నా లక్ష్యానికి వైకల్యం అడ్డుకాకూడదనుకున్నా. తిరిగి చదువుకుంటా అంటే ఇంట్లో వాళ్లూ ప్రోత్సహించార'ని గుర్తు చేసుకుంది మరియా.ప్రమాదం జరిగిన ఏడాది తర్వాత కాలేజీలో అడుగుపెట్టింది. చక్రాల కుర్చీలోనే క్లాసులకు వెళ్లేది. ఏదైనా రాద్దామంటే చేతివేళ్లు మొరాయించేవి. వాటిలో కదలిక తీసుకురావడం కోసం ఖాళీ సమయంలో చిత్రలేఖనాలు వేయడం, వయొలిన్ వాయించడం వంటి అభిరుచులతో ప్రయత్నించేది. వీటికి ఫిజియోథెరపీ కూడా తోడయ్యింది. చదువుల్లో తోటి విద్యార్థినులు ఆమెకు అండగా నిలిచారు. దాంతో మొదటి ఏడాది పరీక్షలకు సిద్ధమైంది. స్క్రైబ్ సాయాన్ని తీసుకోమన్నారు కాలేజీ నిర్వాహకులు. 'ఎంబీబీఎస్ పరీక్షలను ఆ కోర్సు చదివే విద్యార్థి మాత్రమే స్క్రైబ్‌గా పనికొస్తారు. అలా కుదరక పోయేసరికి నేనే రాద్దామని నిశ్చయించుకున్నా. కానీ చాలా కష్టమైంది. పెన్ పట్టుకొని రాయడానికి ఎంతో సాధన చేసేదాన్ని. వేళ్లు విపరీతంగా నొప్పి పెట్టేవి. నాలుగైదు గంటలు కష్టపడి సాధన చేసేదాన్ని. నెలరోజుల తర్వాత రాతపై పట్టుసాధించా. అలా ఆ ఏడాది పరీక్షలు రాసి పాసయ్యాను. నాలుగేళ్ల కోర్సును 64 శాతం మార్కులతో పూర్తి చేయగలిగా. నా కల సర్జన్ అవ్వాలని. శస్త్రచికిత్స చేయడానికి నా చేతివేళ్లను ఇంకా సిద్ధం చేసుకోవాలి. ఇటీవలే హౌస్‌సర్జన్‌గా చేరా. ప్రమాదం జరిగినప్పటి నుంచి అమ్మ నా నీడలా ఉంటూ సేవలు చేస్తోంది. తన రుణం తీర్చుకోవాలంటే నేను పేదలకు ఉచితంగా వైద్యం చేయాలి. నన్ను నేను నిరూపించుకుని, నాలాంటి వారికి నేనో ఉదాహరణగా ఉండాలన్నదే నా కల' అని చెప్పే మరియా తనకిష్టమైన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లను ఆడటంతోపాటు బొమ్మలూ చాలా చక్కగా వేస్తుంది. తన చిత్రలేఖనాలకు సోషల్‌మీడియాలో బాగా అమ్ముడు పోతూంటాయి. తన జీవితాన్నే పట్టుదలకు ప్రతిరూపంగా చూపుతూ యువతలో స్ఫూర్తినింపే వక్తగానూ మారింది.

## సూపర్ ఉమన్ లిల్లీసింగ్!



మూడో తరగతి చదివే చిన్నారికి 'ద రాక్ డ్వైన్' అంటే.. బెడ్‌రూంలో కటౌట్ పెట్టుకునేంత ఇష్టం. దీంతో అంతా తనని రాక్ సింగ్ అని పిలిచేవారు. డ్వైన్‌ను సూపర్‌మ్యాన్‌గా భావించిన ఆ చిన్నారి.. తనని సూపర్ ఉమన్‌గా ఊహించుకుంది. తన ఊహ అక్కడితో ఆగిపోలేదు. తనతోనే పెరిగి పెద్దై నేడు సూపర్ ఉమన్ లిల్లీసింగ్ గా ఎదిగింది. కామెడీ కంటెంట్ వీడియోలను యూట్యూబ్‌లో పోస్టు చేస్తూ సోషల్ మీడియా స్టార్‌గానే గాక, కోట్లమంది ఫాలోవర్స్‌తో ప్రపంచంలోనే పాపులర్ యాక్టర్, ర్యాపర్, వ్లాగర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

కెనడాలో స్థిరపడిన పంజాబీ దంపతులు సుఖ్విందర్ సింగ్, మల్విందర్ సింగ్‌ల రెండో సంతానంగా 1988 సెప్టెంబర్ 26న ఒంటారియాలోని స్కార్‌బరోలో లిల్లీ సైనీ సింగ్ పుట్టింది. లిల్లీకి నీనా అనే అక్క ఉంది. స్కార్‌బరోలోనే విద్యనభ్యసించిన లిల్లీ... యార్క్ యూనివర్సిటీలో సైకాలజీలో డిగ్రీ చదివింది. డిగ్రీలో ఉండగా లిల్లీ భాంగ్రా నృత్యాన్ని నేర్చుకుంది.

**సూపర్ ఉమన్..**

డిగ్రీ పూర్తయ్యాక కలెక్షన్స్ ఏజెన్సీలో ఉద్యోగంలో చేరినప్పటికి, అది తనకి నచ్చకపోవడంతో.. జాబ్ వదిలేసి 2010లో 'సూపర్ ఉమన్' పేరిట యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించింది. కామెడీ, ఫన్నీ వీడియోలు రూపొందించి తన ఛానల్‌లో పోస్టుచేసేది. పురుషులపై ప్యారడీ, తన తల్లిదండ్రులు, ఇంకా ఇతర కుటుంబ సభ్యులను అనుకరిస్తూ లిల్లీ చేసే కామెడీని ఎక్కువమంది లైక్ చేసేవారు. లిల్లీ చేసిన తొలి వీడియో 'అఫీషియల్ గైడ్ టు బ్రౌన్ గార్ల్స్'లో భారతీయ సంప్రదాయ దుస్తులు వేసుకుని వ్యంగ్యం, కామెడీలతో హాస్యాన్ని రక్తికట్టించడంతో బాగా వైరల్ అయింది. దీంతో లిల్లీ ఛానల్‌ను ఫాలో అయ్యేవారి సంఖ్య కోటి దాటింది. ఈ ఉత్సాహంతో 'సూపర్ ఉమన్ వ్లాగ్స్' పేరిట రెండో యూట్యూబ్ ఛానల్‌ను క్రియేట్ చేసింది. ఈ ఛానల్‌లో తన డైలీ రొటీన్ యాక్టివిటీ వీడియోలు పోస్టు చేసేది.

**ఫోర్బ్స్ టాప్‌టెన్‌లో..**

లాస్ ఏంజిల్స్‌కు మకాం మార్చి తన వీడియోలతో రాకెట్‌లా దూసుకుపోయి కోటిన్నరకు పైగా సబ్‌స్క్రైబర్స్‌తో 10.5 మిలియన్ డాలర్లను సంపాదించి 2017లో ఫోర్బ్స్ అత్యధిక ఆదాయం కలిగిన యూట్యూబ్ స్టార్స్ టాప్ టెన్‌లో లిల్లీ సింగ్ నిలిచింది. తన ప్రతిభతో అనేక అవార్డులు అందుకుంది.

**మంచినటిగానూ...**యూట్యూబర్‌గా బిజీగా ఉంటూనే హాలీవుడ్ బాలీవుడ్ సినిమాల్లో నటించింది. 'డాక్టర్ క్యాబీ', బాలీవుడ్ సినిమా'స్పీడీ సింగ్స్, థ్యాంక్యూలలో నటించగా, బబుల్స్ అండ్ మిస్టీ అనే యానిమేటెడ్ సినిమాకు గాత్రం అందించింది. తరువాత హాలీవుడ్ సినిమా ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్', 'బ్యాడ్ మామ్స్‌లో నటించింది. ఓ పంజాబీ సాంగ్‌ను ర్యాప్ చేసి పాడడంతో బాలీవుడ్ సినిమా గులాబ్ గ్యాంగ్‌లో పెట్టారు. కాగా అనేక సామాజిక అంశాలపై స్పందించే లిల్లీ సింగ్ ఈ ఏడాది జరిగిన గ్రామీ అవార్డ్స్ ఈవెంట్‌లో 'ఐ స్టాండ్ విత్ ఫార్మర్స్' అని రాసి ఉన్న మాస్క్ ధరించి ఇండియాలో రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలిపింది.

**ఎ లిటిల్ లేట్ విత్ లిల్లీసింగ్...**నిర్విరామంగా వీడియోలతో అలరించిన లిల్లీసింగ్ 2018 నవంబర్‌లో "గత ఎనిమిదేళ్లుగా మానసికంగా, శారీరకంగా అలసిపోయాను. కొద్దిరోజులు వీడియోలు చేయలేను" అని చెప్పి కొద్దికాలం బ్రేక్ తీసుకుంది. తర్వాత 2019లో "నేను 'బైసెక్సువల్‌ని' అని ట్వీట్ చేసి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని కొందరు విమర్శిస్తే, మరికొందరు ఆమె నిజాయితీని మెచ్చుకున్నారు. ఇదే ఏడాది కార్సన్ నిర్వహించే ఎన్‌బీసీ షోను లిల్లీ సింగ్ చేపట్టి, అర్ధరాత్రి ఒంటిగంటకు ప్రసారమయ్యే 'ఎ లిటిల్ లేట్ విత్ లిల్లీసింగ్'కు వ్యాఖ్యాతగా మారింది. దీంతో లేట్ నైట్ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న తొలి మహిళగా లిల్లీసింగ్ నిలిచింది. కాగా ఈ షోను ఈ ఏడాది ముగిస్తున్నట్లు ఎన్‌బీసీ ప్రకటించింది.చివరి ఎపిసోడ్ జూన్ 3న ప్రసారం కానుంది. **సహాయ మీడియా**

# ధన త్రయోదశి రోజున ఏ సమయంలో బంగారం కొనాలి




**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అందుకే ప్రతి ఏడాది ధన త్రయోదశి రోజున పసిడి కొనుగోళ్లు ఎక్కువగా నమోదవుతుంటాయి. మరి ఈ ఏడాది సమయంలో బంగారం కొనాలి..హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ధన త్రయోదశి కూడా ఒకటి. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అందుకే ప్రతి ఏడాది ధన త్రయోదశి రోజున పసిడి కొనుగోళ్లు ఎక్కువగా నమోదవుతుంటాయి.మంచి ముహూర్తం ఎప్పుడుంటే..కాగా ఈ ఏడాది ధన త్రయోదశి పండగ అక్టోబర్ 29న జరగనుంది. అయితే దీపావళి, ధన త్రయోదశి పూజకు ప్రత్యేక సమయం లేదా ముహూర్తం ఉన్నట్టే బంగారం లేదా వెండి కొనుగోలుకు కూడా అనుకూలమైన సమయం ఉంది. అక్టోబర్ 29న ఉదయం 10:31 గంటలకు ధన త్రయోదశి శుభ ముహూర్తం ప్రారంభమై.. అక్టోబర్ 30 మధ్యాహ్నం 1:15 గంటల వరకు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో బంగారం కొనుగోలు చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఇంకా సరైన సమయం కావాలనుకుంటే అక్టోబర్ 29 అర్ధరాత్రి 12:01 గంటలకు ప్రారంభమై అదే రాత్రి 2:45 గంటల మధ్య కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు.

## కీలక మైలురాయి దాటిన టాటా టైగోర్.ఈవీ.. అదేమిటంటే..?!




**ముంబై-నవభూమి:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్.. ఎలక్ట్రిక్ హ్యాచ్ బ్యాక్ కారు టాటా టియాగో.ఈవీ కీలక మైలురాయిని దాటేసింది. భారత్ మార్కెట్లో ఆవిష్కరించినప్పటి నుంచి 50 వేల కార్లు విక్రయించిన మైలురాయిని చేరుకున్నది. టాటా టియాగో.ఈవీ కారును 2022లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది టాటా మోటార్స్. దేశంలోనే అతి తక్కువ ధరకు లభిస్తున్న కారుగా టాటా టియాగో.ఈవీ నిలుస్తుంది. దేశంలోనే అతి తక్కువ ధరకు లభిస్తున్న ఎలక్ట్రిక్ హ్యాచ్ బ్యాక్ కార్లలో ఇదొకటి.టాటా మోటార్స్ ఐదు ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తోంది. టియాగో.ఈవీ తోపాటు టాటా మోటార్స్.. టాటానెక్సాన్ ఈవీ, టాటా టైగోర్ ఈవీ, టాటా పంచ్.ఈవీ, టాటా కర్వ్.ఈవీ కార్లను విక్రయిస్తోంది. టాటా టియాగో.ఈవీ నాలుగు ట్రిమ్స్ ఆప్షన్లలో లభిస్తుంది. ఎక్స్ఈ, ఎక్స్ టీ, ఎక్స్ జడ్ ం, ఎక్స్ జడ్ ంలక్స్ వేరియంట్లలో టాటా టైగోర్.ఈవీ అందుబాటులో ఉంది. ఐదు రంగుల్లో టాటా టియాగో.ఈవీ లభిస్తుంది.టాటా టియాగో.ఈవీ కారు టీల్ బ్లూ, డయ్ టోనా గ్రే, ట్రోపికల్ మిస్ట్, ప్రిస్టిన్ వైట్,మిడ్ నైట్ ప్లమ్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. 19.2కిలోవాట్లు లేదా 24 కిలోవాట్ల బ్యాటరీ ఆప్షన్లతో టాటా టైగోర్.ఈవీ ఇంజిన్ అనుసంధానమై ఉంటుంది. సింగిల్ చార్జింగ్ తో 315 కి.మీ దూరం ప్రయాణించడం టాటా టైగోర్.ఈవీ కారు స్పెషాల్టీ. ఈ కారు ధర రూ.12.49 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి మొదలై రూ.13.75 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది.

## బ్యాంకింగ్ స్టాక్స్ దన్ను.. లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!



**ముంబై-నవభూమి:** గతవారం నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. ఇంట్రా డే ట్రేడింగ్ లో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా పుంజుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 602.75 పాయింట్ల లబ్ధితో 80,005.04 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 158.35 పాయింట్లు పుంజుకుని 24,380.80 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ-50లో 36 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఐసీఐసీఐ బ్యాంకు, విప్రో, జేఎస్?డబ్ల్యూ స్టీల్ తదితర స్టాక్స్ 5.35 శాతం వరకూ పుంజుకున్నాయి. మరోవైపు కోల్ ఇండియా, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంక్, హీరో మోటో కార్ప్, బీఈఎల్ తదితర 14 స్టాక్స్ 3.76 శాతం వరకూ నష్టపోయాయి. ఎన్ఎస్ఈ స్మాల్ క్యాప్ -100 1.20 శాతం, మిడ్ క్యాప్ -100 0.83 శాతం లబ్ధితో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు అన్ని సెక్టార్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ పీఎస్ యూ బ్యాంక్ ఇండెక్స్ 3.78 శాతం, బ్యాంక్ నిఫ్టీ 0.93, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 0.27 శాతం లాభ పడ్డాయి. నిఫ్టీ మీడియా, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ హెల్త్ కేర్ ఇండెక్సులు ఒక శాతానికి పైగా పుంజుకున్నాయి.

## ఈ రంగాలపై ఓ లుక్కేయండి

### మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులకు అవకాశాలున్నవివే



**ముంబై-నవభూమి:** మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు పెట్టాలని మీరు యోచిస్తున్నెట్టైతే.. అందుకు ఈ దీపావళియే సరైన సమయమని మెజారిటీ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. పైగా కొన్ని రంగాలను పరిశీలించాలని కూడా సిఫార్సు చేస్తున్నారు. వాటిలో మధ్య-చిన్నశ్రేణి ఐటీ కంపెనీలు, దేశీయ ఫార్మా సంస్థలు, పాత ప్రైవేట్ రంగ బ్యాంకులు, ఎఫ్ఎంసీజీ, టైర్ల తయారీ సంస్థల స్టాక్స్ అనుకూలంగా ఉన్నట్టు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్లు నష్టాల్లో నడుస్తున్నాయి. పలు దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. దీంతో చిన్నచిన్న మొత్తాల్లో పెట్టుబడులకు దిగాలని కూడా ఎక్స్‌పర్ట్స్ సలహా ఇస్తున్నారు.ఇందుకోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ఎంచుకోవడం ఉత్తమమని అభిప్రాయపడుతున్నారు. వీక్లీ, మంత్లీ, త్రైమాసిక పద్ధతుల్లో పెట్టుబడులకు వీలుంటుందని, వెయ్యి రూపా యలతో కూడా మదుపును మొదలు పెట్టవచ్చంటున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సిప్‌ల్లోకి నిధుల వరద మునుపెన్నడూ లేనివిధంగా రూ.24,509 కోట్లుగా ఉండటం గమనార్హం. మొత్తానికి ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పెట్టుబడులకు ఆకర్షణీయ రాబడులకు ఆస్కారం ఉందని పేర్కొంటున్నారు. అయితే మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు స్టాక్ మార్కెట్ రిస్కులకు లోబడి ఉన్నందున నిపుణులను సంప్రదించి పెట్టుబడులకు దిగితే ఇంకా లాభించవచ్చు. అంతేగాక స్వల్పకాలిక పెట్టుబడుల కంటే దీర్ఘకాలిక పెట్టుబడులు కలిసొస్తాయన్న వాదనలూ ఉన్నాయి.

## ది మెంటల్ వెల్‌బీయింగ్ పారడాక్స్: 'ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024




**ముంబై-నవభూమి:** మానసిక ఆరోగ్య సంభాషణలుకు సంబంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి మరియు ప్రవర్తనల ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుం ది.అవగాహన పెరుగుతున్నప్పటికీ, చాలా మంది వ్యక్తులు ఇప్పటికీ తమ సమస్యను అధిగమించడంలో నిశ్శబ్దంగా పోరాడుతున్నారు. వారి మానసిక శ్రేయస్సు గురించి బహిరంగంగా చర్చించేందుకు లేదా వృత్తిపరమైన సహాయం కోరడానికి వెనుకాడుతున్నారు. పోరాటాన్ని తక్కువ చేసి చూపే ధోరణి ఉంది, లేదా తీవ్రమైన మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం మాత్రమే సహాయం కోరడం అనే నమ్మకం ఉంది. ఇది తరచుగా వృత్తిపరమైన మద్దతును ఆలస్యం చేస్తుంది. అవగాహనకు, చర్య మధ్య ఉన్న అంతరంపై ఒక కీలకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది: సమాచారం మరియు అంగీకారాన్ని ఇచ్చే తరంలో, నిజమైన శ్రేయస్సుకు మార్గంగా చికిత్సను స్వీకరించేందుకు చాలా మంది ఇప్పటికీ ఎందుకు వెనుకాడుతున్నారు? ఈ సమీక్ష ఈ ప్రశ్నను మరింత లోతుగా పరిశోధించి, వైరుధ్యాన్ని వెల్లడించింది.

సమీక్షకు స్పందించిన వారిలో 83% మంది మానసిక ఆరోగ్య సమస్యల విషయాన్ని మాట్లాడేందుకు సిగ్గుపడాల్సిన అవసరం లేదని విశ్వసిస్తే, 81% మంది తాము చికిత్స తీసుకుంటున్నామని ఇతరులకు చెప్పడానికి సిగ్గుపడుతున్నారు. మేము సాధారణంగా మానసిక ఆరోగ్య సమస్యలను ఎక్కువగా అంగీకరిస్తున్నప్పటికీ, సహాయం కోరే చర్య ఇప్పటికీ గ్రహించిన సామాజిక తీర్పు భారీ బరువును కలిగి ఉంటుంది. తీర్పు ఈ స్వాభావిక భయం వ్యక్తులు వారి మానసిక క్షేమం గురించి బహిరంగ సంభాషణలను కలిగి ఉండకుండా నిరోధిస్తుంది.ఈ ఏడాది సమీక్షకు స్పందించిన 80% జెన్ జీ (%+వఅ ౧%) వారి తల్లిదండ్రులు చికిత్సలో తమకు మద్దతు ఇస్తారని విశ్వసిస్తున్నారు. సన్నిహిత సామాజిక వర్గాల్లో పెరుగుతున్న అంగీకారం ఉండగా, మానసిక ఆరోగ్య సంభాషణలను సాధారణీకరించడానికి ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు. సమీక్షలో పాల్గొన్న వారిలో 77% మంది దీనిని ఖరీదైనదిగా భావిస్తున్నారు. అలాగే చికిత్సను కోరుకోవడానికి ఖర్చు ఒక ప్రధాన నిరోధకంగా ఉంది. వర్చువల్ థెరపీ అనేది మరింత అందుబాటులో మరియు సరసమైన ప్రత్యామ్నాయం. ముఖ్యంగా, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లేదా కుటుంబ సభ్యులను కలిగి ఉన్న సమీక్షకు స్పందించిన వ్యక్తులలో 52% జెన్ జీ ఇప్పుడు ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌కు సిద్ధంగా ఉన్నారు. ఇది గత ఏడాది 36% నుంచి గణనీయమైన వృద్ధిని, డిజిటల్ పరిష్కారాలతో పెరుగుతున్న సౌకర్యాన్ని హైలైట్ చేస్తూ, మానసిక ఆరోగ్యానికి మద్దతు ఇస్తోంది. ఐటీసీ ఫియామా, తన 'ఫీల్ గుడ్ విత్ ఫియామా' ప్రయత్నం ద్వారా, ది మైండ్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంతో, అర్హత కలిగిన నిపుణులతో సబ్సిడీతో కూడిన వర్చువల్ థెరపీని అందజేస్తుంది. చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సెషన్‌కు రూ. 300/- చొప్పున చాలా తక్కువ ధరలో అందిస్తోంది.

%https://www.fiama.in/feel-good


"ఫీల్ గుడ్ విత్ ఫియామా" కార్యక్రమం మా బ్రాండ్ ప్రయోజనంతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది" అని ఐటీసీ లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి తెలిపారు. "మానసిక శ్రేయస్సు కోసం ప్రయాణం సవాలుగా ఉంటుందని మేము అర్థం చేసుకున్నాము మరియు కొన్నిసార్లు ఎక్కడ ప్రారంభించాలో తెలుసుకోవడం కూడా చాలా ఇబ్బందిగా అనిపించవచ్చు. ఈ ఏడాది సమీక్షను అధిక ఖర్చు, అపోహలు, సరైన చికిత్స అందించే వ్యక్తిని కనుగొనడంలో ఇబ్బంది వంటి పలు అంశాలను వెల్లడించింది. మైండ్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంతో ఫియామా వర్చువల్ థెరపీ క్లినిక్ ద్వారా చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు, మానసిక శ్రేయస్సును అర్థం చేసుకోవడం, గుర్తించడం మరియు పరిష్కరించడం పట్ల ప్రగతిశీల వైఖరిని చూడటం ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని వివరించారు.మానసిక శ్రేయస్సును పరిష్కరించేందుకు వృత్తిపరమైన సహాయం చాలా ముఖ్యమైనది అయితే, మన రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన కోపింగ్ మెకానిజమ్‌లను చేర్చడం ప్రాముఖ్యతను కూడా ఈ సమీక్ష హైలైట్ చేస్తుంది. సమీక్షకు స్పందించిన వ్యక్తులలో 29% మంది యోగా, 31% మంది ధ్యానం, మరియు 30% మంది శారీరక వ్యాయామాలు ఆడటం, డ్యాన్స్, జిమ్, వాకింగ్ మొదలైన వాటిపై ఒత్తిడిని తగ్గించడానికి మొగ్గు చూపుతున్నారు. అదే విధంగా 36% మంది సంగీతం ఓదార్పు శక్తిలో సాంత్వన పొందుతారు. ఐటీసీ ఫియామా పారదర్శకంగా మరియు అంగీకార సంస్కృతిని పెంపొందించడం ద్వారా మానసిక క్షేమానికి ప్రాధాన్యతనివ్వడానికి శ్రమిస్తోంది.

## డాల్బీ,బీటీఎస్ బృందంలోని జిన్ అతని కొత్త సింగిల్ "ఐ విల్ బి దేర్"తో వేడుక ఆచరించుకుంటున్న డాల్బీ అట్మోస్



**ముంబై-నవభూమి:** డాల్బీ ల్యాబొరేటరీస్, ఇంటర్నేషనల్ కంపెనీ, లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామిగా ఉండగా, Love More in Dolby global brand campaig తాజా ఛాప్టర్‌లో 21వ శతాబ్దపు పాప్ ఐకాన్, బీటీఎస్) గ్రూపు జిన్‌తో జతకట్టింది. జిన్ తన కొత్త సింగిల్ "ఐ విల్ బి దేర్"తో వేడుక ఆచరించుకునేందుకు commercialలో నటించగా, ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా డాల్బీ అట్మోస్‌లో అందుబాటులో ఉంది."ఐ విల్ బి దేర్" అనే సింగిల్ తర్వాత, జిన్ నుంచి అందరూ అత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న మొదటి సోలో ఆల్బమ్ హ్యాపీ నవంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా డాల్బీ అట్మోస్‌లో విడుదల కానుంది."నేను మొదటిసారిగా డాల్బీ అట్మాస్‌లో నా కొత్త మ్యూజిక్‌ను ఆలకించినప్పుడు, అద్భుతమైన స్పష్టత, మరియు లీనమయ్యే అనుభవంతో నేను నిజంగా ఆశ్చర్యపోయాను. నేను సంగీతంలోనే భాగంగా ఉన్నట్లే అనిపించింది" అని జిన్ పేర్కొన్నారు. "హ్యాపీనెస్" అనేది ఈ కొత్త సింగిల్ మరియు కొత్త ఆల్బమ్ ఇతివృత్తం. ప్రతి పాట ద్వారా ఆనందానికి సంబంధించిన ప్రత్యేకమైన అనుభవాన్ని ఆర్మీ (బీటీఎస్ అభిమానులు) పూర్తిగా ఆస్వాదించాలని నేను కోరుకున్నాను. ఇప్పుడు, డాల్బీ అట్మోస్‌తో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు చక్కని అనుభూతిని అందుకుంటారని, నేను ఈ కచ్చితమైన భావోద్వేగాలను మరింత లోతుగా పంచుకోవాలని అనుకుంటున్నాను" అని తెలిపారు."జిన్ తన అద్భుతమైన ప్రదర్శనలు, అతని సంగీతం ద్వారా భావోద్వేగాలను తెలియజేయగల అసాధారణ సామర్థ్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారు" అని డాల్బీ లాబొరేటరీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు మరియు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ టాడ్ పెండిల్టన్ పేర్కొన్నారు. "డాల్బీ అట్మోస్‌తో, అభిమానులు జిన్‌తో మరింత అనుసంధానం అవుతారు. దానితో పాటు ఆయన సరదాగా పాడే క్షణాలు మరియు 'ఐ విల్ బి దేర్' మరియు అతని రాబోయే ఆల్బమ్ మ్యూజిక్ డిటెయిల్స్‌తో ఆకర్షితులవుతారు" అని ధీమా వ్యక్తం చేశారు.

## జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన.. అలా అయితే దక్షిణాదికి తీరని నష్టమే..!




**న్యూదిల్లీ-నవభూమి:** దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. అయితే, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే అన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి.దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002 లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు. అంటే గత 50 సంవత్సరాల నుంచి దేశంలో నియోజకవర్గాల పెరుగుదల నిలిచిపోయింది.దీనికి కారణం 1976 తరువాత దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ జనాభా నియంత్రణ కార్యక్రమాలను పాటించి జనాభాను నియంత్రణలోకి తెచ్చి దేశాభివృద్ధికి దోహదం చేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను అడ్డు అదుపు లేకుండా పెంచుకుంటూ పోయాయి. జనాభా నియంత్రణ చేసినందుకు శిక్షగా దక్షిణ భారత రాష్ట్రాలు తమ నియోజకవర్గాలు కోల్పోవాల్సి వస్తుంది. అదే ఉత్తర భారత రాష్ట్రాలు తాము చేసిన తప్పుకు బహుమతిగా నియోజకవర్గాలు పెరుగుతాయి. కనుక జనాభా నిష్పత్తి ఆధారంగా కాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి.స్వతంత్రం వచ్చిన తరువాత దక్షిణ భారత రాష్ట్రాలు అన్ని రంగాల్లో గొప్ప ప్రగతిని సాధించి ఈ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయి. జనాభా నియంత్రణను నియమబద్ధంగా పాటించడం వల్ల దేశ జనాభాలో 18శాతం మాత్రమే ఉన్నా దేశ జీడీపీలో 35శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే. ఇక తలసరి ఆదాయం విషయానికి వస్తే జాతీయ సగటు కంటే అధికంగా నమోదు చేసుకొని మొదటి 5 స్థానాలలో నిలుస్తున్నాయి. దేశంలో మిగతా 24 రాష్ట్రాలలో పోలిస్తే దక్షిణ భారత రాష్ట్రాలు ఆర్థికంగా అత్యంత బలంగా ఉన్నాయి.

దేశంలో వసూలయ్యే పన్నుల వాటాలో సింహ భాగం దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్నది. కానీ ఇక్కడి నుండి వచ్చే పన్నుల్లో అత్యధిక శాతం ఉత్తర భారతదేశంలో ఖర్చు చేస్తున్నారు. మానవాభివృద్ధి సూచి మొదలుకొని అన్ని అభివృద్ధి సూచిల్లో దక్షిణాది రాష్ట్రాలు ముందువరుసలో ఉన్నాయి. కానీ దేశంలో ఎప్పుడో ఒకటి అర తప్ప అత్యధిక భాగం ఉత్తరాది నాయకుల పెత్తనమే ఉంటుంది. ఎందుకంటే అన్ని పార్టీల్లో వారి సంఖ్య అత్యధిక కావడం వల్ల. కనుక ఉత్తరాది రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యం లభిస్తుంది.

## 2025లో కాదు.. గగన్‌యాన్ మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్



**బెంగుళూరు-నవభూమి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు.చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గగనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు.గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది.మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## కెనడాలో విద్యార్థులకు 'ఫుడ్ బ్యాంక్' కట్!

**కెనడా-నవభూమి:** కెనడాలో కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పరిమితం చేస్తున్న ట్రూడో సర్కార్..

విదేశీ విద్యార్థుల ఫుడ్ బ్యాంక్ ల సేవలపైనా కోత పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మొదటి ఏడాది విద్యార్థులకు ఈ సౌలభ్యం కల్పించకూడదని వాంకోవర్‌లోని ఫుడ్ బ్యాంకు నిర్ణయించింది. ఆహార ధరలు, నిరుద్యోగం పెరుగుతున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కెనడాలో జీవన వ్యయ భారం భారీగా పెరిగింది. దీంతో అక్కడ ఉచితంగా ఆహారం అందించే ఫుడ్ బ్యాంకులపై అంతర్జాతీయ విద్యార్థులు ఆధారపడుతున్నారు. స్థానిక మీడియా ప్రకారం మార్చిలో 20లక్షల మంది ఫుడ్ బ్యాంకులను ఆశ్రయించారు. గతేడాదితో పోలిస్తే 6శాతం పెరగగా.. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. అధిక ద్రవ్యోల్బణం, జీవన వ్యయ ఖర్చులు విపరీతంగా పెరగడం వంటివి వాటితో తాము తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు కెనడా ఫుడ్ బ్యాంక్స్ సీఈవో కిర్‌స్టిన్ బియర్డ్‌స్లే పేర్కొన్నారు. కెనడాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల జీవన వ్యయ పరిమితిని ఇటీవల రెట్టింపు చేసింది. 10వేల డాలర్లుగా ఉన్న స్టూడెంట్ డిపాజిట్‌ను జనవరి 1 నుంచి 20,635 డాలర్లకు పెంచింది. ఈ నేపథ్యంలోనే మొదటి ఏడాది విద్యార్థులకు ఫుడ్ బ్యాంకు సౌలభ్యం దూరం చేయడాన్ని ది గ్రేటర్ వాంకోవర్ ఫుడ్ బ్యాంకు సమర్థించుకుంటోంది. ఇటీవల పెంచిన స్టూడెంట్ డిపాజిట్‌ను (20,635 డాలర్లు) ఈ ఖర్చుల కింద చూడాలని వాదిస్తోంది. ఈ పరిణామంపై అంతర్జాతీయ విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వాంకోవర్ ఫుడ్ బ్యాంక్ నిర్ణయం దారుణమని.. కొత్తగా ఇక్కడకు వచ్చే విద్యార్థులకు కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## బాబోయ్ అన్ని కోట్లా... డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై కేంద్రం షాకింగ్ రిపోర్ట్

**ముంబై-నవభూమి:**దేశంలో 'డిజిటల్ అరెస్ట్ మోసాలు' అంతకంతకూ పెరిగిపోతున్నాయి. సీబీఐ లేదా ఈడీ నుంచి, లేదా పోలీసు అధికారులమంటూ నమ్మించి.. ఏదో ఒక నేరంలో ఇరుక్కుపోయినట్టు భ్రమ కల్పించి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. ఈ తరహా మోసాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా నిన్న (ఆదివారం) దేశ పౌరులకు అవగాహన కల్పించారు. 115వ 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో ఈ స్కామ్‌లపై మాట్లాడారు. తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ మోసాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక షాక్‌కు గురిచేస్తోంది%2024 ఆరంభంలో దేశంలో భారీగా డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు జరిగాయి. తొలి నాలుగు నెలలు అంటే జనవరి నుంచి ఏప్రిల్ మధ్య జరిగిన 'డిజిటల్ అరెస్ట్' స్కామ్‌ల కారణంగా నేరగాళ్లు మొత్తం రూ.120.3 కోట్లను దోచుకున్నారు. ఈ మేరకు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ 2024 మొదటి నాలుగు నెలల్లో జరిగిన సైబర్ నేరాలకు సంబంధించిన నివేదికలో పేర్కొంది.తొలి నాలుగు నెలల్లో దాపు 7.4 లక్షల సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందాయని ఎన్‌సీఆర్‌పీ తెలిపింది. గతేడాది 2023లో మొత్తం 15.56 లక్షల ఫిర్యాదులు అందాయని, 2022లో ఈ సంఖ్య 9.66 లక్షలుగా, 2021లో 4.52 లక్షలుగా ఉన్నాయని పేర్కొంది.

## ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్ పూర్తి చేసిన బీజేపీ ఎంపీ.. ప్రధాని మోదీ రియాక్షన్ ఇదే



**బెంగుళూరు-నవభూమి:**బీజేపీ యువనేత, బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్య 'ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్'ని విజయవంతంగా పూర్తి చేశారు. 'ఐరన్‌మ్యాన్ 70.3 ఛాలెంజ్'లో మూడు విభిన్న రకాల ఛాలెంజ్‌లు ఉంటాయి. కఠినమైన ఈ సవాలును ఆదివారంలో గోవాలో ఆయన పూర్తి చేశారు. 1.9 కిలోమీటర్ల స్విమ్మింగ్, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల రన్నింగ్‌ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశారు. ఛాలెంజ్‌లో మొత్తం కలిపి 113 కిలోమీటర్ల (70.3 మైళ్లు) దూరం వరకు ప్రయాణించారు. దీంతో ఈ ఛాలెంజ్‌ను పూర్తి చేసిన మొట్టమొదటి పార్లమెంటేరియన్‌గా ఈ 33 ఏళ్ల ఈ యువ ఎంపీ నిలిచారు.


ఈ సవాలును స్వీకరించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఫిట్ ఇండియా' ఉద్యమమే ప్రేరణ అని ఎంపీ పేర్కొన్నారు. తన ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకోవడానికి గత నాలుగు నెలలుగా కఠినమైన శిక్షణ తీసుకున్నట్లు ఎంపీ సూర్య తెలిపారు. గొప్ప ఆశయాలను సాధించాలనుకుంటున్న యువ దేశంగా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "భారత్ మరింత ఆరోగ్యవంతమైన దేశంగా మారాలి. ఫిట్‌గా మారడానికి చేసే ప్రయత్నం మరింత క్రమశిక్షణతో పాటు విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఇది మీరు మీరు ఏ పని చేసినా మీ విజయావకాశాలను మెరుగుపరుస్తుంది" అని ఎక్స్‌లో ఆయన రాసుకొచ్చారు." కఠినమైన ఈ ఛాలెంజ్‌లో పూర్తి చేసిన వ్యక్తిగా ఫిట్‌నెస్ లక్ష్యాలు మీ సరిహద్దులను పెంచుతాయని, మిమ్మల్ని ఒక మంచి వ్యక్తిగా నిలుపుతుందని నేను యువకులకు చెప్పాలనుకుంటున్నాను" అని అన్నారు.

## ఆగని బాంబు బెదిరింపులు



**న్యూదిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఆదివారం 50కిపైగా విమానాలతోపాటు తిరుపతి, లక్నోలోని పలు హోటళ్లకు బెదిరింపులు వచ్చాయి. భద్రతా నిబంధనల మేరకు రెండు విమానాలను దారి మళ్లించారు. మిగిలిన వాటిలో తనిఖీలు చేపట్టి ఎటువంటి ప్రమాదం లేదని తేల్చారు. దీంతో గత రెండు వారాల్లో బెదిరింపులు వచ్చిన విమానాల సంఖ్య 350 దాటింది. తిరుపతిలో మూడు రోజులుగా హోటళ్లకు వస్తున్న బాంబు బెదిరింపులు ఆదివారం కూడా కొనసాగాయి. ఇప్పటి వరకూ ఆరు హోటళ్లకు హెచ్చరికలు రాగా ఆయా హోటళ్లకు వెళ్లి, వాటిని ఖాళీ చేయించి, బాంబు నిర్వీర్య దళంతో తనిఖీలు చేసి ఏమీ లేవని తేల్చారు. ఆదివారం తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం సహా ఇస్కాన్ టెంపుల్‌కు కూడా బాంబులు పెట్టినట్టు సమాచారం రావడంతో అధికారులు పరుగులు పెట్టారు.ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు కనిపించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. మరోవైపు యూపీ రాజధాని లక్నోలోని 10 ప్రముఖ హోటళ్లకు ఈమెయిళ్ల ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. తనిఖీల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లేవని వెల్లడైంది. బెదిరింపు మెయిల్స్ కోల్‌కతాకు చెందిన మిత్ర అనే వ్యక్తి నుంచి వచ్చాయని ప్రాథమికంగా గుర్తించి అతడిని బెంగళూరుకు తరలించారు. తిరుపతి విమానాశ్రయానికి కూడా అదే వ్యక్తి నుంచి బెదిరింపులు అందినట్టు విచారణలో తేలితే ఏర్పేడు పోలీసులకు మిత్రను అప్పగించే అవకాశముందని తెలిసింది. కాగా, నకిలీ బెదిరింపులను అడ్డుకోవటానికి దర్యాప్తు, నిఘా సంస్థలతోపాటు అంతర్జాతీయ సంస్థల సహకారాన్నీ తీసుకుంటున్నామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు తెలిపారు. రెండు పౌర విమానయాన చట్టాలను కూడా సవరించే కసరత్తు జరుగుతోందన్నారు.

## కుల గణన ఉంటుందా లేదా?.. ఓబీసీ లెక్క తేలుతుందా లేదా?



**న్యూదిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది తొలి దశలోనే జనాభా లెక్కల ప్రక్రియ మొదలుకానున్నట్లు ప్రభుత్వ వర్గాలువ ఎల్లడించాయి. జాతీయ జనాభా రిజిస్టర్‌ను త్వరలోనే అప్‌డేట్ చేయనున్నారు. 2026 నాటికి జనాభా లెక్కల వివరాలను వెల్లడించనున్నారు. సాధారణ జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపడుతారా లేదా అన్న విషయంపై ప్రభుత్వ వర్గాలు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. 1951 నుంచి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కిస్తున్న విషయం తెలిసిందే. 2021లో కోవిడ్ వల్ల జనాభా లెక్కలింపు ప్రక్రియ జరగలేదు. అయితే జనాభా లెక్కింపుకు చెందిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కింపు ప్రారంభం కావడం వల్ల.. ఆ సైకల్ మారే అవకాశాలు ఉన్నాయి.. 2025 నుంచి 2035, ఆ తర్వాత 2035 నుంచి 2045 అన్న రీతిలో లెక్కింపు ప్రక్రియ మారుతుందని ఓ ప్రభుత్వ అధికారి వెల్లడించారు. జనాభా లెక్కింపు సమయంలో పౌరులను అడిగే 31 ప్రశ్నలను రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమీషనర్ తయారు చేశారు. ఇంటి యజమాని షెడ్యూల్ కులం, తెగకు చెంది ఉంటారా అనే ప్రశ్న వేయనున్నారు.

ఓబీసీ జనాభాను తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కింపు తర్వాత పార్లమెంట్ నియోజవకర్గాల పునర్ విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని, దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలు చాలా వరకు సీట్లను కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు కొందరు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జనాభా నియంత్రలో ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఒకవేళ జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్ విభజిస్తే, అప్పుడు ఆర్టికల్ 82కు సవరణ చేపట్టాల్సి ఉంటుంది.

# పండక్కి బంగారం కొంటారా



**న్యూదిల్లీ-నవభూమి:** దీపావళి పండుగ వేళ చాలామంది బంగారం కొంటూంటారు. ఇంకా చెప్పాలంటే మన దేశంలో ఇదో సంప్రదాయం.. అంతకుమించి ఓ సెంటిమెంట్. అవును.. ఈ పండక్కి పుత్తడి కొంటే లక్ష్మీ కటాక్షం దక్కినట్టేనని ఎంతోమంది నమ్మకం మరి. అయితే ఒకప్పటితో పోల్చితే ప్రస్తుతం మార్కెట్‌లో ఎన్నో రకాల మోసాలు జరుగుతున్నాయి. అమాయక కొనుగోలుదారులకు తక్కువ క్యారెట్ బంగారం అప్పజెప్పి ఎక్కువ సొమ్ము దండుకుంటున్న సంఘటనల్ని చూస్తూనే ఉన్నాం. అందుకే బంగారం నాణ్యతను తెలియజేసే ఎన్నో ప్రమాణాలను తీసుకొచ్చారు. అందులో ప్రధానమైనదే గోల్డ్ హాల్‌మార్కింగ్.

**ఇదీ సంగతి..**

పసిడి కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) పరిచయం చేసినదే ఈ గోల్డ్ హాల్‌మార్కింగ్ ప్రక్రియ. నగలు, నాణేలు, కడ్డీలు ఇతరత్రా బంగారు ఉత్పత్తుల నాణ్యతను తెలియపర్చడంలో ఇది చాలా ప్రధానం. దీని ప్రకారం ప్రతీ నగపై బీఐఎస్ మార్క్, బంగారం నాణ్యతను తెలియజేసే 22 క్యారెట్ 916 ప్రమాణం, 6 అంకెల డిజిటల్ హాల్‌మార్కింగ్ యూనిక్ ఐడీ (హెచ్‌యూఐడీ)లు ఉంటాయి. ఒక ఆభరణం మీద ఉన్న ఐడీ మరొక ఆభరణం మీద ఉండదు. సులభంగా ఆ ఐడీతో అన్ని వివరాలు తెలుస్తాయి. ఈ హాల్‌మార్కింగ్‌ను కేంద్ర ప్రభుత్వం నగల అమ్మకందారులందరికీ తప్పనిసరి చేసింది.

**బీఐఎస్ హాల్‌మార్క్**

ఇది మీరు కొనే బంగారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ద్వారా నిర్వహించే లైసెన్స్‌డ్ లాబొరేటరీలో పరిశీలించబడినది అన్నదాన్ని సూచిస్తుంది. అలాగే ఇవి తాము అమ్మిన బంగారు ఆభరణాలని సూచించేలా కొందరు జ్యుయెల్లర్స్ తమ సొంత యూనిక్ ఐడెంటిఫికేషన్ మార్క్‌లనూ నగలపై వేస్తున్నారు. సాధారణంగా వారి బ్రాండ్లు, దుకాణాల పేర్లతో ఇవి ముడిపడి ఉంటున్నాయి.

**చార్జీలు ఇలా..**

మన దగ్గరుండే పాత బంగారు ఆభరణాలకూ హాల్‌మార్కింగ్ చేయించుకోవచ్చు. బీఐఎస్ నమోదిత జ్యుయెల్లర్స్ వద్దకు వెళ్లి వారి ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. లేదా బీఐఎస్ గుర్తించిన అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్ల (ఏహెచ్‌సీ)కు వెళ్లి అక్కడ ఈ పనిని చేసుకోవచ్చు. మీ నగల నాణ్యతను పరిశీలించిన తర్వాతే హాల్‌మార్కింగ్ జరుగుతుంది. చార్జీలు ఒక్కో బంగారు ఆభరణానికి రూ.45గా తీసుకుంటారు. వెండి వస్తువులకూ ఉంటుంది. అందుకు రూ.35 తీసుకుంటారు. కన్‌సైన్‌మెంట్ కోసమైతే కనీస చార్జీ బంగారానికి రూ.200, వెండికి రూ.150గా ఉంటుంది. వీటికి సర్వీస్ ట్యాక్స్, ఇతర చార్జీలు అదనం. బరువుతో సంబంధం లేకుండా ఈ చార్జీలు పడుతాయి. కొత్తవి షాపుల్లో కొంటున్నప్పుడైతే తయారీ, మజూరీ (మేకింగ్, వేస్టింగ్) చార్జీల్లో ఈ హాల్‌మార్క్ చార్జీలు కలువవు. వీటిని వేరుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక గతంలో నాలుగైదు సంకేతాలతో హాల్‌మార్కింగ్ ఉండేది. అదిప్పుడు మూడుకు తగ్గింది. కాబట్టి పాత హాల్‌మార్కింగ్‌కూ విలువ ఉంటుంది. అందులో హెచ్‌యూఐడీ లేదని ఆందోళన చెందనక్కర్లేదు.

**ప్యూరిటీ**

బంగారం నాణ్యతను క్యారెట్లలో కొలుస్తారు. 24 క్యారెట్ (99.9%) అంటే పూర్తిగా స్వచ్ఛమైన బంగారమే. మార్కెట్‌లో ఇది బిస్కట్లు, కడ్డీలు, నాణేల రూపంలో లభిస్తుంది. 22 క్యారెట్ (22-916) అంటే అందులో 91.6 శాతం నాణ్యమైన బంగారం ఉంటుందన్నమాట. మనం కొనే ఆభరణాలు ఈ నాణ్యతతోనే ఉంటాయి. అచ్చంగా పసిడితోనే నగలు తయారుకావు. అందుకే రాగి, ఇతరత్రా లోహాలను కలపాల్సి ఉంటుంది. దానివల్ల నాణ్యత కొంత తగ్గుతుంది. ఇక 18 క్యారెట్ (18%ఖ%750) అంటే ఇందులో బంగారం 75 శాతం మాత్రమే ఉంటుంది. మిగతా 25 శాతం ఇతర లోహాలుంటాయి. 14 క్యారెట్ (14%ఖ%585)లో బంగారం పరిమాణం 58.5 శాతమే. క్యారెట్ ప్రామాణికత తగ్గినకొద్దీ ధరలూ తగ్గుతూంటాయి. అందుకే అత్యధిక ధరను పెట్టి కొనే నగలపై 22%ఖ%916 ఉంటుందన్నది గుర్తుంచుకోవాలి.

## విజయవంతంగా ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్ పూర్తి.. బీజేపీ ఎంపీని మెచ్చుకున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ-నవభూమి:** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య(. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఐరన్‌మ్యాన్ 70.3 ఛాలెంజ్‌లో ట్రయథ్లాన్ ఉంటుంది. గోవాలో ఈ కాంపిటీషన్ జరిగింది. దీంట్లో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగు ఉంటుంది. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్‌లో పాల్గొన్న వాళ్లు మొత్తం 113 కిలోమీటర్లు అంటే 70.3 మైళ్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ట్రయథ్లాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తొలి పార్లమెంటేరియన్‌గా తేజస్వి సూర్య రికార్డు సృష్టించారు.

ఎంపీ తేజస్వి ఫీట్ పట్ల ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్ చేపట్టేందుకు ఫిట్ ఇండియా ఉద్యమమే ప్రేరణగా నిలిచిందన్నారు. ఎంపీ తేజస్వి అద్భుతమైన ఫీట్‌ను అందుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. తేజస్వి అనేక మంది యువతకు ఫిట్‌నెస్‌లో ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఫిట్‌నెస్ కోసం గత నాలుగు నెలల నుంచి తీవ్రంగా శిక్షణ తీసుకున్నట్లు

## పప్పూ యాదవ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు





**పాట్నా-నవభూమి:** పూర్ణియా లోక్‌సభ ఎంపీ పప్పూ యాదవ్ కు నిషేధిత లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపుతామంటూ బెదిరింపు కాల్ వచ్చింది. దీనిపై ఆయన డీజీపీకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టం అనుమతిస్తే 24 గంటల్లో లారెన్స్ బిష్ణోయ్ గ్రూప్‌ను లేకుండా చేస్తానని పప్పూ యాదవ్ ఇటీవల సామాజిక మాధ్యమం "ఎక్స్"లో ట్వీట్ చేశారు. ముంబైలో ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖి హత్యానంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు తాజాగా బెదిరింపులు వచ్చాయి. యాదవ్ కదలికలను జాగ్రత్తగా గమనిస్తున్నామని, సల్మాన్ ఖాన్‌కు సంబంధించిన వ్యవహారాలకు దూరంగా ఉండకపోతే ఆయనను కూడా చంపేస్తామని కాలర్ హెచ్చరించాడు.

"ఒక క్రిమినల్ జైలులో కూర్చుని సవాళ్లు విసురుతున్నాడు. జనాలను చంపుతుంటే ప్రతి ఒక్కరూ మౌన ప్రేక్షకుల్లా చూస్తున్నారు. మొదట మూసేవాలా, ఆ తర్వాత కర్ణి సేన చీఫ్, ఇప్పుడు ఇండస్ట్రియలిస్ట్ పొలిటీషియన్. చట్టం కనుక అనుమతిస్తే, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను నేను తుదముట్టిస్తాను" అని పప్పూ యాదవ్ ఇంతకుముందు ట్వీట్ చేశారు.

**భద్రత పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి**

లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపుతామంటూ బెదిరింపులు రావడంతో తనకు భద్రత పెంచాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పప్పూ యాదవ్ లేఖ రాశారు. తనకు 'జడ్' కేటగిరి భద్రత కల్పించాలని కోరారు. బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపుల కారణంగానే ఈ భద్రతను కోరుతున్నట్టు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. లేఖ ప్రతిని బీహార్ ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, పోలీసు అధికారులకు కూడా పంపారు.

## ఆ విషయంలో ట్రంప్‌ను సుందర్ పిచాయ్ అభినందించారా?





**న్యూయార్కు-నవభూమి:**నవంబర్ 5న జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్ల అభ్యర్థిగా కమలా హారిస్, రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరి ప్రచార కార్యక్రమాలు హోరా హోరీగా సాగుతున్నాయి. ఈ సమయంలో తనను సుందర్ పిచాయ్ అభినందించారంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. తన ప్రచార ర్యాలీల సమయంలో తన ఆన్ లైన్ విజిబిలిటీని తగ్గించడానికి గూగుల్ తన సెర్చ్ ఫలితాలను వక్రీకరించిందని డొనాల్డ్ ట్రంప్ గతంలో సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై తాను సుందర్ పిచాయ్ ని సంప్రదించినట్లు ట్రంప్ తెలిపారు. ఈ సమయంలో తాజాగా పిచాయ్ తనకు కాల్ చేశారని ట్రంప్ తెలిపారు. వీటి ప్రత్యేకతలివే! ఇందులో భాగంగా... గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్.. మెక్ డొనాల్డ్స్ ను తాను ఇటీవల సందర్శించినందుకు మెచ్చుకోవడానికి తనకు ఫోన్ చేశారని ట్రంప్ తెలిపారు. జో రోగన్ పోడ్ కాస్ట్ లో పాలొన్న సందర్భంగా రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో... తాను మె క్ డొనాల్డ్స్ ని సందర్శించినప్పుడు పిచాయ్ కాల్ చేశారు అని అన్నారు. ఈ మెక్ డొనాల్డ్స్ విషయం మేము గూగుల్ కలిగి ఉన్న అతిపెద్ద అంశాల్లో ఒకటని.. ఇది ఇప్పుడు హిట్ చేసిందని పిచాయ్ తనతో అన్నట్లు ట్రంప్ చెప్పుకొచ్చారు. కాగా.. ట్రంప్ ఇటీవల కీలక రాష్ట్రాల్లో ఒకటైన పెన్సిల్వేనియాలోని మెక్ డ్నాల్డ్స్ అవుట్ లెట్ ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆయన ఫ్రై కుక్ గా పనిచేసారు. తన ప్రత్యర్థి, డెమోక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ కంటే 15 నిమిషాలు ఎక్కువ పనిచేసినట్లు పేర్కొన్నారు.


## కాన్పూర్‌లో మరో 'దృశ్యం'





**కాన్పూర్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో 'దృశ్యం' సినిమా తరహా ఘటన జరిగింది. ఓ మహిళతో వివాహేతర సంబంధంలో ఉన్న జిమ్ ట్రైనర్.. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో ఆమెను చంపి సినిమా తరహాలో నిర్మాణంలో ఉన్న కలెక్టర్ భవంతిలో పాతిపెట్టాడు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, కాన్పూర్‌కు చెందిన ఓ మహిళ (32)కు ఆమె నిత్యం వెళ్లే జిమ్‌లోని ట్రైనర్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. జూన్ 24న జిమ్‌కెళ్లిన మహిళ ట్రైనర్‌తో కలిసి కారులో బయటకెళ్లింది. ఈ క్రమంలో జిమ్ ట్రైనర్‌కు వేరొకరితో పెళ్లి నిశ్చయమైన విషయం గురించి వారిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తుడైన జిమ్ ట్రైనర్ ఆమె మెడపై గట్టిగా గుద్దడంతో స్పృహ తప్పి పడిపోయింది. అనంతరం ఆమెతో ఎప్పటికైనా ప్రమాదమని భావించి హతమార్చాడు. దృశ్యం సినిమా తరహాలో ఆమె శవాన్ని తీసుకెళ్లి నిర్మాణంలో ఉన్న కలెక్టర్ భవంతిలో పాతిపెట్టాడు. జిమ్‌కెళ్లిన తన భార్య ఇంటికి తిరిగి రాలేదని వివాహిత భర్త పోలీసులను ఆశ్రయించడంతో వారు జిమ్ ట్రైనర్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా హత్య విషయం బయటపడింది.

## మహారాష్ట్ర ఎన్నికలకు 25 మందితో బీజేపీ మూడో జాబితా.. నానా పటోలేపై అవినాష్ బ్రహ్మంకర్ పోటీ



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మూడో జాబితాను బీజేపీ విడుదల చేసింది. 25 మంది అభ్యర్థుల లిస్ట్‌ను సోమవారం ప్రకటించింది. ముంబైలోని మూడు సీట్లలో పోటీ చేసే వారి పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఘట్‌కోపర్ ఈస్ట్ నుంచి పరాగ్ షా, వెర్సోనా నుంచి భారతి లవేకర్, బోరివాలి నుంచి సంజయ్ ఉపాధ్యాయ్‌ను ముంబై నుంచి పోటీకి నిలిపింది.కాగా, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలేపై స్థానిక నేత అవినాష్ బ్రహ్మంకర్‌ను బీజేపీ బరిలోకి దించింది. అస్తి స్థానం నుంచి సురేష్ ధాస్, మల్షిరాస్ నుంచి సత్పుటే, లాతూర్ సిటీ నుంచి అర్చన చకుర్కర్, వాసాయి నుంచి స్నేహ దుబే, డెగ్లూర్ నుంచి జితేష్ అంతపుర్కర్, సావ్నర్ నుంచి ఆశిష్ దేశ్ ముఖ్ వంటి ప్రముఖ నేతలు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు.

మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల జాబితాలను విడుదల చేయడంలో బీజేపీ ముందున్నది. గత వారం విడుదల చేసిన తొలి జాబితాలో అత్యధికంగా 99 మంది అభ్యర్థులున్నారు. శనివారం రిలీజ్ చేసిన రెండో జాబితాలో 22 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరుగనున్నది. నవంబర్ 23న జార?ండ్‌తోపాటు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## శ్రీశ్రీ రవిశంకర్‌కు ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్‌ను ఫిజీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించింది. మనుషుల్లో స్ఫూర్తిని పెంపొందించడానికి, విభిన్న సమాజాలను శాంతి, సామరస్యంతో ఒక చోటికి తీసుకురావడానికి ఆయన అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేసింది. 'హానరరీ ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ' పురస్కారాన్ని శ్రీశ్రీ రవిశంకర్‌కు ఫిజీ అధ్యక్షుడు రతు విలియం ఎం కటోనివెరె ప్రదానం చేశారు. దీంతో శ్రీశ్రీ రవిశంకర్‌కు అత్యున్నత పౌర పురస్కారాన్ని అందించిన ఆరో దేశంగా ఫిజీ నిలిచింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్
మంగళవారం
29 । అక్టోబర్ । 2024

నవచిత్ర





# ఓ సగటు మనిషి జీవితం లక్కీభాస్కర్

"లక్కీ భాస్కర్' ఓ కొత్త ప్రయత్నం. వెంకీ చూడ్డానికి చిన్నాకుర్రాడిలా ఉంటాడు. కానీ తను రాసిన సన్ని ేశాలు హృదయాలను తాకుతాయి. మీనాక్షి చౌదరి అద్భుతమైన పాత్ర చేసింది. తనతో నటించిన సన్నివేశాలు ఇంకా మనసులో మెదులుతూనే ఉన్నాయి. ఇదొక సగటు మనిషి జీవితం. అందరికీ నచ్చుతుంది' అని దుల్కర్ సల్మాన్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం లక్కీభాస్కర్. మీనాక్షి చౌదరి కథా నాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. అతిథుల్లో ఒకరైన దేవరకొండ విజయ్ మాట్లాడుతూ 'యాక్టర్ అవ్వకముందు దుల్కర్ సినిమాలు చూస్తూ ఉండేవాడ్ని. దుల్కర్‌తో మహానటి, కల్కి సినిమాలు చేశా. కానీ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోలేదు. త్వరలో ఆ కోరిక తీరుతుందనుకుంటున్నా. 'లక్కీభాస్కర్' పెద్ద హిట్ అవ్వాలి' అని ఆకాంక్షించారు. మరో అతిథి త్రివిక్రమ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూశాను. వెంకీ ఈ కథను డిజైన్ చేసిన తీరు వండర్. ఇందులోని ప్రతి పాత్రా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఇక దుల్కర్ వేరే లెవల్. ఇప్పటివరకూ చూసిన దుల్కర్ వేరు. ఇందులోని దుల్కర్ వేరు.' అన్నారు. ఇంకా దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, రాంకీ, మానసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దీపావళి టైమ్ లో పూజా మేడమ్ గ్లామర్ బ్లాస్ట్



పూజా హెగ్డే తన తాజా ఫోటోషూట్ ద్వారా మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఈసారి ఆమె ప్రత్యేకంగా దీపావళి కోసం సరికొత్త అందాలతో పండగ వేడుకలను ప్రేక్షకులకు అందిస్తోంది. స్వచ్ఛమైన సిల్వర్ టాప్, గ్రీన్ ఎయిర్‌డ్రాప్ జ్యూవెలరీతో ఆమె లుక్ ఎంతో గ్లామరస్‌గా ఉంది. సింపుల్ కానీ క్లాసిక్ లుక్‌లో కనపడుతూ పూజా హెగ్డే అందరికీ దీపావళి స్పెషల్ గా రాబోతోందంటూ క్యాప్షన్ పెట్టి ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. పూజా కెరీర్ గురించి మాట్లాడుకుంటే, ఆమె మొదట మోడలింగ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అందులో మంచి గుర్తింపు పొందిన తర్వాత ఆమె సినిమాల వైపు అడుగులేసింది. మొదట్లో తెలుగు, తమిళ చిత్రాలలో చిన్న చిన్న పాత్రల్లో కనిపించినా, తరువాత ఆమెకు మంచి బ్రేక్ లభించింది. అల్లు అర్జున్‌తో చేసిన "దువ్వాడ జ ґ న్నా ు ద: ం , అల..వైకుంఠపురములో" సినిమాలలో ఆమె అద్భుతంగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాల తర్వాత ఆమెకు తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు వచ్చింది. అదేవిధంగా, బాలీవుడ్‌లో కూడా "హౌస్‌ఫుల్ 4", "మొహంజోదారో" వంటి సినిమాల ద్వారా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్" సినిమాలో ఆమె పాత్రకుగానూ మంచి ప్రశంసలు అందుకున్న పూజా, త్వరలోనే ప్రభాస్‌తో కలిసి "రాధే శ్యామ్" చిత్రంలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న బిజీ హీరోయిన్‌లలో ఒకరుగా కొనసాగుతూ, సోషల్ మీడియాలో తన గ్లామర్ పిక్స్ ద్వారా ఫ్యాన్స్‌తో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటోంది. ఆమె పోస్ట్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలో క్యూట్ లుక్స్ తో, ప్రత్యేకమైన డ్రెస్సింగ్, తన చిరునవ్వుతో అందర్నీ కట్టిపడేసేలా ఉంది. మొత్తానికి, ఫ్యాషన్ మరియు అందంతోనే కాకుండా, తన నటనతోనూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటున్న పూజా హెగ్డే, ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఉన్న అగ్ర హీరోలతో బిజీబిజీగా సినిమాలు చేస్తూ కొనసాగుతోంది.

# కృతి సనన్.. వ్వాటే క్రేజీ లుక్

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల సుందరి కృతి సనన్. ఈ అమ్మడు టాలీవుడ్ లో సూపర్ స్టార్ మహేష్ బాబుకి జోడీగా '1 నేనొక్కడినే' సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. తరువాత హిందీలో టైగర్ ష్రాఫ్ తో 'హీరోపంతి' సినిమాలో నటించింది. ఈ మూవీ సక్సెస్ తో బాలీవుడ్ ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వచ్చాయి. మొదటి చిత్రం తర్వాత తెలుగులో నాగ చైతన్యకి జోడీగా 'దోచేయ్' మూవీలో కృతి సనన్ నటించింది. మేజర్ ముకుంద్‌కు నివాళులు.. సాయి పల్లవి ఎమోషనల్ పోస్ట్! ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. షారుఖ్ ఖాన్ తో చేసిన 'దిల్ వాలే' సినిమా ఆమె ఫేట్ ని మార్చేసింది. ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ కావడంతో వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్ గా కృతి సనన్ మారిపోయింది. ఈ ఏడాది కృతి సనన్ కార్తీక్ ఆర్యన్ కి జోడీగా 'తెరి బాతోన్ మే ఐసా ఉలా జియా' మూవీలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ అయ్యింది. తరువాత 'క్రూ' అనే లేడీ ఒరియాంటెడ్ చిత్రంతో థియేటర్స్ లోకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. రీసెంట్ గా ఆమె హీరోయిన్ గా నటించి ప్రొడ్యూస్ చేసిన 'దో పత్తి' అనే థ్రిల్లర్ మూవీ ఓటీటీలో రిలీజ్ అయ్యింది. దీనికి ప్రేక్షకాదరణ బాగానే వస్తోంది. ఇలా వరుస విజయాలతో బాలీవుడ్ లో ప్రస్తుతం ఈ బ్యూటీ టాప్ హీరోయిన్స్ జాబితాలో ఉంది. ఆమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. అనిల్ రావిపూడి ఆలోచన అదా? త్వరలో వీటికి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందంట. ఇదిలా ఉంటే కృతి సనన్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోషూట్ లని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సిన వినోదాన్ని అందిస్తుంది. ఈమె ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తాయి. ఇన్ స్టాగ్రామ్ లో కృతి సనన్ కి ఏకంగా 58.3 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ తన ఇన్ స్టాగ్రామ్ లో కృతి సనన్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. బ్లూ కలర్ మోడ్రన్ అవుట్ ఫిట్ తో కృతి సనన్ ఈ ఫోటోలలో మెరిసిపోతోంది. అదిరే అందంతో కృతి సనన్ ఈ లుక్స్ తో మాయ చేస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. గ్లామర్ కి కేరాఫ్ గా కృతి సనన్ ఉందని ప్రశంసిస్తున్నారు. బ్యూటీ ప్రోడక్ట్ ప్రమోషన్స్ లో భాగంగా కృతి సనన్ ఈ ఫోటోలు దిగినట్లు తెలుస్తోంది.



# పింక్ లెహంగాలో తమన్నా గ్లామర్ మంత్రం



పింక్ కలర్ లెహంగాలో తమన్నా గ్లామర్ ఫుల్ లుక్ లో కనువిందు చేసింది. ప్రముఖ డిజైనర్లు అబూ జానీ-సందీప్ ఖోస్లా డిజైన్ చేసిన ఈ కాస్ట్యూమ్ లో ఆమె మరింత మెరుస్తోంది. దీపావళి కానుకగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పిక్స్ షేర్ చేసిన తమన్నా, అభిమానుల కోసం ఒక ప్రత్యేకమైన 'ఫుల్‌ఝూది' అని క్యాప్షన్ తో పేర్కొంది. పింక్ చీర, బ్లౌజ్ లో తమన్నా ఆకర్షణీయమైన సొగసుతో యువతరాన్ని మంత్ర ముగ్ధుల్ని చేసింది. తమన్నా కెరీర్ విషయానికొస్తే, ఆమె తన సినీ ప్రస్థానాన్ని 2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా' అనే బాలీవుడ్ చిత్రంతో ప్రారంభించింది. తెలుగులో 'శ్రీ' చిత్రంతో ఆమె టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కానీ ఆమెకు పెద్ద గుర్తింపు వచ్చిన చిత్రం 'హ్యాపీ డేస్'. అప్పటి నుంచి తమన్నా టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. '100% లవ్', 'బాహుబలి', 'ఎఫ్2', 'సైరా' వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువైంది. తాజాగా ఈ ఫోటో షూట్ లో తమన్నా తన అప్‌డేట్‌లను అభిమానులతో పంచుకుంటూ, తన డిజైనర్ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణను ప్రదర్శిస్తోంది. ఈ ఫోటోలలో ఆమె తన అందాన్ని మాత్రమే కాకుండా, తనలోని నమ్మకాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. సాంప్రదాయ, ఆధునికత మేళవింపుతో అభిమానుల మనసులు దోచుకుంటున్న ఈ లుక్ లో తమన్నా డీప్ పింక్ డ్రెస్సులో యాక్సెసరీస్ తో కలిసి మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం తమన్నా పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. వెబ్ సిరీస్, పాన్ ఇండియా సినిమాల తో పాటు ఆమెకు బ్లాక్ బస్టర్ హిట్స్ కూడా లభించాయి. ఇటీవల తమన్నా స్పెషల్ సాంగ్స్ తో కూడా ఆకట్టుకుంటోంది. స్త్రీ 2లో కూడా ఒక సాంగ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఓదెలా 2 సినిమాలో అఘోరా పాత్రలో నటిస్తోంది. ఇక ఆమెలేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు లైక్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# వెంకీ మూవీ టైటిల్.. అనిల్ రావిపూడి ఆలోచన అదా?



టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో ఇప్పుడు ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరూ కలిసి వర్క్ చేసిన సినిమాలు ఎఫ్-2, ఎఫ్-3 మంచి హిట్స్ అయ్యాయి. దీంతో వెంకీ-అనిల్ కాంబోలో మరో ప్రాజెక్ట్ వస్తుందని అనౌన్స్మెంట్ వచ్చాక సినీ ప్రియులు మంచి అంచనాలు పెట్టుకున్నారు. మరోసారి వారి కలయికతో ఆడియన్స్ కు కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందనుందని అంతా ఫిక్సయిపోయారు! రాజమౌళి అక్కడ బిజీగా ఉన్నారా? శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఆ సినిమాలో మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయగా.. విడుదల చేసిన గ్లింప్స్ లో ఇద్దరూ వెంకీ సరసన కనిపించారు. అందులో ఒకరు వెంకటేష్ భార్యగా.. మరొకరు ప్రియు రాలిగా నటిస్తున్నట్లు తెలు స్తోంది. అలా ఫ్యామిలీ తోపాటు కామెడీ, సస్పెన్స్ జోనర్ లో అనిల్ రావిపూడి సినిమాను తెరకెక్కిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ సినిమా సంక్రాంతికి రిలీజ్ చేస్తామని మేకర్స్ ఎప్పుడో ప్రకటించినా.. ఆ తర్వాత ఎలాంటి చప్పుడు చేయలేదు. దీంతో పోస్ట్ పోన్ అవుతుందని అంతా అనుకున్నారు. ఇంతలో నిన్న వెంకటేష్.. డబ్బింగ్ చెబుతున్న గ్లింప్స్ ను పోస్ట్ చేసి.. సంక్రాంతికి కలుద్దాం అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో పొంగల్ కు వెంకీ మామ సందడి చేయనుండడం ఫిక్సే అన్నమాట. అదే సమయంలో మూవీకి సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పుడు మరో రెండు టైటిళ్లను కూడా పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే దిల్ రాజు.. సంక్రాంతికి వస్తున్నాంతో పాటు ఇంట్లో ఇల్లాలు- పోలీస్ స్టేషన్ లో ప్రియురాలు, ఇక్కడ ఇల్లాలు.. అక్కడ ప్రియురాలు టైటిళ్లను ఫిల్మ్ ఛాంబర్ లో రిజిస్టర్ చేయించారట. అది కాకుండా అనిల్, వెంకీ మూవీ కథ అంతా.. భార్య, ప్రేయసి చుట్టూ తిరుగుతోంది. దీంతో ఆ రెండింట్లో ఒక టైటిల్ పెట్టాలని మేకర్స్ అనుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీపావళి స్పెషల్ గా టైటిల్ ను ప్రకటించాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని, అందుకోసం ఇప్పుడు చర్చల్లో ఉన్నారని సమాచారం. అయితే దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ పెట్టే టైటిల్స్ ఎంత వెరైటీగా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఏవండీ ఆవిడ వచ్చింది, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు అంటూ తన మార్క్ చూపిస్తూ పెటేవారు. ఇప్పుడు రావిపూడి

# రియల్ హీరోను కలిశా.. పవన్ కల్యాణ్‌తో పాపులర్ యాక్టర్ పార్ధీబన్



టాలీవుడ్ నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పాపులర్ తమిళ నటుడు, దర్శకనిర్మాత ఆర్ పార్థిబన్ కలిశాడు. మంగళగిరిలోని తన ఆఫీసుకు వచ్చిన పార్థిబన్‌కు శాలువా కప్పి సత్కరించారు పవన్ కల్యాణ్. ఈ విషయాన్ని పార్థిబన్ , పవన్ కల్యాణ్ ఎక్స్ ద్వారా షేర్ చేసుకున్నారు. ప్రతీ సాయంత్రం మేము గుడ్ ఈవినింగ్ చెప్పుకుంటాం. కానీ నిన్న మాత్రం చాలా చాలా శుభ సాయంత్రం. మా కలయిక అందమైన, సత్యమైన క్షణాలను బదలాయించుకునేలా సాగింది. మీరందించిన కానుకలు, ప్రత్యేకించి మీరు చూపించిన ప్రేమ, ఆప్యాయత, ఆతిథ్యం మాటల్లో చెప్పలేనిది. నిజానికి నేనొక రియల్ హీరోను కలిశా..అంటూ పవన్ కల్యాణ్‌తోదిగిన సెల్ఫీని షేర్ చేశాడు పార్థీబన్. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పార్థీబవన్‌కు వినాయకుడి ప్రతిమ అందించగా.. పార్థీబన్ తాను రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్‌కు అందించాడు . మరోవైపు ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలను పవన్ కల్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నా మంగళగిరి కార్యాలయంలో నటుడు, దర్శకుడు పార్థిబన్‌తో సంభాషించడం సంతోషంగా ఉంది. జీవితం, సినిమా, వ్యక్తిగత అనుభవాలకు సంబంధించిన ఇన్‌పుట్స్ నిజంగా స్ఫూర్తిదాయకం. ఆర్ పార్థీబన్ యాక్టర్, ఫిల్మ్ మేకర్ మాత్రమే కాదు.. కవి, ఆలోచనాపరుడు, స్టోరీ టెల్లర్, మోటివేషనల్ స్పీకర్, మూడు సార్లు నేషనల్ అవార్డు గెలుచుకున్న వ్యక్తి.. అని ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్.

# పాకిస్థాన్ కోచ్‌గా రిజైన్ చేసిన గ్యారీ క్రిస్టన్



**న్యూఢిల్లీ-నవభూమి:** తన పదవికి రాజీనామా చేశారు. అపాయింట్‌మెంట్ తీసుకుని ఆర్నెళ్లు గడవక ముందే .. పాకిస్థాన్ బోర్డు, ఆయన మధ్య చీలకలు వచ్చాయి. 2011 వన్డే వరల్డ్‌కప్ సమయంలో భారత కోచ్‌గా ఉన్న గ్యారీ క్రిస్టన్.. ఏప్రిల్‌లో పాకిస్థాన్ కోచ్‌గా నియమితుడయ్యారు. రెండేళ్ల పాటు కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. కానీ పాకిస్థాన్‌కు మరో కోచ్‌గా ఉన్న జేసన్ గిలెస్పీతో గ్యారీ క్రిస్టన్‌కు విభేధాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఆటగాళ్లను ఎంపిక చేసే అధికారాలను ఎత్తివేయాలని బోర్డు నిర్ణయించింది. దీంతో క్రిస్టన్ ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల ఎంపిక ప్రస్తుతం సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యంలోనే ఉంటుంది. త్వరలో గ్యారీ క్రిస్టన్ తన రాజీనామాపై అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. పాకిస్థాన్ కోచ్‌గా వెళ్లడానికి ముందు.. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కోచ్‌గా చేశారు. గ్యారీ క్రిస్టన్ రాజీనామాను ఆమోదించినట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఆస్ట్రేలియా పర్యటన వెళ్తున్న పాకిస్థాన్ జట్టుకు గిలెస్పీ కోచింగ్ బాధ్యతలు చేపట్టనున్నట్లు పీసీబీ తన ఎక్స్ అకౌంట్‌లో వెల్లడించింది.

# పాక్ సారథిగా రిజ్వాన్



**లాహొూర్-నవభూమి:** పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో కొత్త సారథి వచ్చాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆ బాధ్యతలను వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌కు అప్పజెప్పింది. సుమారు ఏడాదిన్నర కాలంగా ఫామ్‌లేమితో బాధపడుతూ జట్టును విజయవంతంగా నడపలేక పోతున్న మాజీ సారథి బాబర్ ఆజమ్ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పగా ఆ స్థానాన్ని రిజ్వాన్ భర్తీ చేయనున్నాడు. త్వరలో పాక్.. ఆస్ట్రేలియా, జింబాబ్వే పర్యటనలకు వెళ్లనున్న నేపథ్యంలో పీసీబీ కొత్త సారథి పేరును ఖరారు చేయడం గమనార్హం.

ఇక ఆదివారం పీసీబీ ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాలో స్టార్ పేసర్ షహీన్ షా అఫ్రిది 'ఏ' కేటగిరీ నుంచి 'బీ'కి పడిపోయాడు. టెస్టు సారథి షాన్ మసూద్.. 'డీ' నుంచి 'బీ'కు ప్రమోట్ అయ్యాడు. బాబర్, రిజ్వాన్ 'ఏ' కేటగిరీలో తమ కాంట్రాక్టులను నిలుపుకున్నారు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో సిరీస్‌కు బాబర్‌ను పక్కనబెట్టడంపై వ్యాఖ్యానించిన ఫకర్ జమాన్ సెంట్రల్ కాంట్రాక్టును కోల్పోయాడు.

నవక్రీడ

# షమీ లేకపోవడం రోహిత్ సేనకు పెద్ద ఎదురుదెబ్బే: ఆసీస్ హెడ్‌కోచ్



**సిడ్నీ-నవభూమి:** త్వరలోనే ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టులో చోటు దక్కించు కోలేకపోయిన సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం రోహిత్ సేనకు పెద్ద ఎదురుదెబ్బ అని ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ అభిప్రాయపడ్డాడు. అయితే షమీ లేకపోయినా రిజర్వ్ పేసర్లు సైతం ఆసీస్‌లో సంచలనాలు సృష్టించగలరని తమకు తెలుసునని ఆ మేరకు తాము సిద్ధమయ్యామని తెలిపాడు. ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ మాట్లాడుతూ.. 'ఆసీస్‌కు రాబోయే భారత జట్టులో షమీ లేకపోవడం భారీ లోటు. గత సిరీస్‌లలో అతడు తన పేస్, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో మా బ్యాటర్లను ఎన్నో ఇబ్బందులకు గురిచేశాడు. షమీ లేకపోవడం మాకు కలిసొచ్చేదే కానీ అతడు లేకపోయినా బుమ్రా నేతృత్వంలోని భారత పేస్ దళం అద్భుతాలు చేయగలదని మాకు తెలుసు. గత సిరీస్‌లో రిజర్వ్ బౌలర్లతో బరిలోకి దిగినా భారత్ మెరుగైన ఫలితాలు సా వారిని తక్కువగా అంచనా వేయ అని చెప్పాడు. నవంబర్ 22 నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి తెరలేవనుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**